# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



DOWNLOAD APP

విశ్వంవాయిస్



DOWNLOAD

విశ్వంవాయిస్ మొబైల్ యాప్

ముఖ్య విశేషాలు:

* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం

www.viswamvoice.com/download



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 193 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 02 మార్చి 2024 | పేజీలు : 12 | వెల: 2/-




# 9.44 లక్షల మంది విద్యార్థులకు రూ.708.68 కోట్లు జగనన్న విద్యాదీవెన నిధుల జమ



- వసతిదీవెన, విద్యాదీవెన కోసం నేటి వరకు రూ.18 వేల కోట్లు వెచ్చించాం..
- పిల్లలకు మంచి చేయడం కోసం చంద్రబాబు & కోపై యుద్ధం చేస్తున్నా.. పేదల పిల్లలు ఎప్పటికీ పేదలుగానే మిగిలిపోవాలన్నదే ఈ పెత్తందారుల మనస్తత్వం

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న 9.44 లక్షల మంది విద్యార్థులకు అక్టోబరు %--% డిసెంబరు %--% 2023 త్రైమాసికానికి సంబంధించిన జగనన్న విద్యా దీవెన కింద రూ.708.68 కోట్లను సీఎం జగన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా పామర్రులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. పెద్ద చదువులు చదువుకుంటున్న పేదింటి పిల్లల వారి పూర్తి ఫీజులు, పూర్తి డబ్బు మొత్తాన్ని వంద శాతం ఫీజును ఆ పిల్లల తల్లులకే ఇచ్చి, తల్లులే ఆ ఫీజులు కాలేజీలకు కట్టే ఈ జగనన్న విద్యా దీవెన కార్యక్రమాన్ని గత 57 నెలలుగా క్రమం తప్పకుండా ప్రతి త్రైమాసికమైపోయిన వెంటనే ఆ తల్లులకు జమ చేస్తూ జగనన్న విద్యా దీవెన కొనసాగిస్తూ వచ్చామని సీఎం చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా

వివరాలు 2లో..



# ఈసారి మండే ఎండలు!

**తెలుగు రాష్ట్రాలు సహా పలుచోట్ల వడగాడ్పుల ఉధృతి**

**భారత్‌లో ఎల్‌నినో పరిస్థితులపై వాతావరణ శాఖ అంచనాలు**

అమరావతి, హైదరాబాద విశ్వం వాయిస్ న్యూస్

ఈ ఏడాది దేశంలో ఎండలు మరింతగా మండుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) హెచ్చరించింది. ఈ వేసవి కాలమంతా కూడా ఎల్‌నినో పరిస్థితులు కొనసాగే అవకాశం వుందని, వేడిమి భరించలేని స్థాయిలో ఉండొచ్చని ఐఎండి తెలిపింది. సాధారణంగా ఊహించిన దానికన్నా ఈశాన్య భారతంలో, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఉత్తర కర్ణాటక ప్రాంతాల్లో, మహారాష్ట్ర, ఒడిశాల్లో పలుచోట్ల వడగాడ్పులు ప్రచండంగా ఉండొచ్చని పేర్కొంది. మార్చిలో సాధారణం కన్నా అధికంగా (సుదీర్ఘ కాల సగటు 29.9 మిలీమీటర్ల కన్నా 117శాతం ఎక్కువ) వర్షపాతం వుండొచ్చని, మార్చి %--% మే మధ్య దేశంలో చాలా ప్రాంతాల్లో సాధారణం కన్నా గరిష్టంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం వుందని ఐఎండి డైరెక్టర్ జనరల్ మృత్యుంజరు మహాపాత్రో మీడియాకు తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులు ఈ వేసవి అంతా కొనసాగే అవకాశముందని అన్నారు. వర్షాకాలం రెండో అర్ధభాగంలో 'లా నినా' నెలకొనే అవకాశమున్నందున వర్షాలు బాగా కురియవచ్చని ఐఎండి తెలిపింది.

# మంగళగిరి ఇన్‌ఛార్జిని మార్చిన వైసీపీ

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** వైకాపాలో నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌ల మార్పులు కొనసాగుతున్నాయి. తాజాగా ఆ పార్టీ మరో జాబితాను విడుదల చేసింది. నెల్లూరు లోక్‌సభ స్థానానికి ఇన్‌ఛార్జ్‌గా వి.విజయసాయిరెడ్డిని నియమించారు. మంగళగిరి అసెంబ్లీ స్థానానికి మురుగుడు లావణ్య, కర్నూలు అసెంబ్లీ స్థానానికి ఎండీ ఇంతియాజ్‌ను ఇన్‌ఛార్జులుగా నియమించినట్టు వైకాపా కేంద్ర కార్యాలయం శుక్రవారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేసింది. మంగళగిరి నుంచి తెదేపా జాతీయ ప్రధాన

వివరాలు 2లో..

# మోదీతో దీదీ భేటీ..

## ప్రొటోకాల్ ప్రకారమే కలిశానని వ్యాఖ్య



**కోల్‌కత్తా, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోదీతో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ సమావేశమయ్యారు.రెండు రోజుల పర్యటన కోసం రాష్ట్రానికి వచ్చిన ప్రధాని శుక్రవారం రాత్రికి రాజ్‌భవన్‌లోనే ఉండనున్నారు. ఈనేపథ్యంలో సీఎం మమత, ప్రధానితో సమావేశమయ్యారు. గతేడాది డిసెంబర్‌లో తమ రాష్ట్రానికి రావాల్సిన బకాయిలను విడుదల చేయాలని కోరుతూ దిల్లీలో కలిసిన తర్వాత మళ్లీ ప్రధాని మోదీని కలవడం ఇదే తొలిసారి.మోదీతో భేటీ అనంతరం మమత మీడియా

వివరాలు 2లో..

# అటువంటి ప్రచారాలకు దూరంగా ఉండండి..

## పార్టీలకు 'ఈసీ' హెచ్చరిక




**న్యూఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తోన్న వేళ రాజకీయ పార్టీలు, నేతలకు ఎన్నికల సంఘం కీలక సూచనలు జారీ చేసింది. ప్రచారంలో భాగంగా అవాస్తవమైన, ఓటర్లను తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేయొద్దని స్పష్టం చేసింది. సామాజిక వర్గం, మతం, భాష ప్రాతిపదికన ఓట్లు అడగొద్దని, వ్యక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దని తెలిపింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (%వీశీఎవత్రీ జశీఎవ శీట జశీఅఎబష్%)ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ముఖ్యంగా

వివరాలు 2లో..

# బాబు నీచుడు.. పవన్ కల్యాణ్ ఓసైకో.. లక్ష్మీపార్వతి



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** పవన్ కల్యాణ్‌ను సైకో అంటూ తెలుగు అకాడమీ ఛైర్‌పర్సన్ లక్ష్మీపార్వతి మండిపడ్డారు. సీఎం జగన్‌ను విమర్శించే హక్కు పవన్‌కు లేదని, ప్రభుత్వ అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు కనిపించడం లేదా? అంటూ ఆమె ధ్వజమెత్తారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు నీచుడు.. ఎన్టీఆర్ కుటుంబాన్ని చీల్చాడు. ఇప్పుడు జగన్ కుటుంబాన్ని చీల్చుతున్నారు. సునీత చంద్రబాబు చేతిలో సునీత కీలుబొమ్మగా మారారు. నీ తండ్రిని హత్య చేసినవారిని వదిలి సీఎం జగన్‌ను విమర్శిస్తున్నారు. నీ తండ్రిని ఓడించిన టీడీపీ చేతుల్లో పడ్డావు సునీత" అంటూ లక్ష్మీపార్వతి హెచ్చరించారు. తాడేపల్లి గూడెం సభ చూసిన తర్వాత టీడీపీ ఎంత బలహీనంగా ఉందో కనిపించింది. పవన్ మీకు ఆలోచన లేదా?.

వివరాలు 2లో..

# ప్రత్తిపాటి కుమారుడి అరెస్ట్‌పై గవర్నర్ కు లేఖ రాసిన చంద్రబాబు

**టీడీపీ నేతలు, వారి కుటుంబ సభ్యులపై అక్రమ కేసులు పెడుతున్నారన్న చంద్రబాబు**

**అణచివేతకు పాల్పడుతున్నారని వెల్లడి**

**ఏపీఎస్డీఆర్ఐని ఆయుధంగా వాడుకుంటున్నారని ఆరోపణ**



టీడీపీ నేతలు, వారి కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు బనాయిస్తున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోపించారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర గవర్నర్ కు లేఖ రాశారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తనయుడు శరత్ అరెస్ట్

వివరాలు 2లో..




11వ వర్ధంతి

కీ॥శే॥ బొక్కా సూర్యారావు గారు

రిటైర్డ్ పంచాయతీ ఆఫీసర్,

హితకారిణీ సమాజం మాజీ డైరెక్టర్, రాజమహేంద్రవరం

మాకు అనంతమైన ప్రేమ... అనురాగం,.. ఆప్యాయతలు పంచిన మీరు మా హృదయాలలో ఎప్పటికీ నిలిచే ఉంటారు. భగవంతుని దివ్య సన్నిధిలో మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని

భార్య : శ్రీమతి వీర్రాఘవమ్మ

కుమారుడు : బొక్కా రామమోహనరావు-శ్రీ లక్ష్మీదేవి

కుమార్తె : డా॥ అనుసూరి పద్మలత - శ్రీనివాసులు

కీ॥శే॥ బొక్కా సూర్యారావు గారు

జననం : 01-07-1935 మరణం : 02-03-2013

మనుమలు, మనుమరాండ్రులు :

బి.సురేష్‌కుమార్, బి.విశ్వతేజ, బి.కిరణ్‌కుమార్ డా॥ బి.నిఖిలేశ్

జి.రాధికారాణి, డా॥ ఎ.ప్రియాంక, ఎ. సత్యసాయిసందీప్ మరియు కుటుంబ సభ్యులు

శ్రీలత హాస్పటల్ యాజమాన్యం మరియు సిబ్బంది

# 9.44 లక్షల మంది విద్యార్థులకు రూ.708.68 కోట్లు 'జగనన్న విద్యా దీవెన' నిధులు విడుదల

(మొదటిపేజీ తరువాయి)

పెద్ద చదువులు చదువుతున్న పిల్లలు 9.45 లక్షల మంది పిల్లలకు.. మొత్తం పిల్లల సంఖ్యలో ఏకంగా 93 శాతం మందికి జగనన్న విద్యా దీవెన ద్వారా మంచి చేస్తూ పిల్లల పూర్తి ఫీజును మీ జగనన్న ప్రభుత్వమే కడుతోందని తెలిపారు. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంకా ఎక్కువ మంది పిల్లలను చదివించాలి, వారు బాగుపడాలి, ఏ పేదవాడూ అప్పులపాలయ్యే పరిస్థితి రాకూడదని, అర్హత ప్రమాణాలను పెంచామని, ఇన్ కమ్ లిమిట్స్ పెంచామని, గతంలో రూ. లక్షకు పరిమితమైన ఇన్ కమ్ లిమిట్ ను, ఎస్సీలకు 2 లక్షల దాకా పరిమితమై ఉండేదని, మనం వచ్చిన తర్వాత ఏకంగా 2.5 లక్షలకు పెంచి ఈరోజు 93 శాతం మందికి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా మంచి చేయగలిగామని తెలిపారు. పిల్లల చదువుల కోసం ఏ తల్లిదండ్రులూ ఇబ్బంది పడే పరిస్థితి రాకూండా పూర్తి ఫీజును కట్టే కార్యక్రమాన్ని భుజస్కంధాలపై వేసుకున్నామని సీఎం పేర్కొన్నారు. విద్యాదీవెనే కాకుండా పిల్లలు ఇబ్బంది పడకూడదని, జగనన్న వసతి దీవెన కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రతి పాపకూ, బాబుకూ తల్లిదండ్రులకు మంచి చేసే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, 57 నెలలుగా జరిపిస్తున్నామని, అక్టోబర్, నవంబర్, డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి పిల్లలకు ఖర్చు అయ్యే పూర్తి ఫీజు రీయింబ్స్ మెంట్ ను 9.45 లక్షల మందికి మేలు చేస్తూ నేరుగా బటన్ నొక్కి పిల్లల, తల్లుల జాయింట్ అకౌంటుకు ఏకంగా 708 కోట్లు నేరుగా పంపించడం జరుగుతుందని,. రూ. 708 కోట్లతో కలుపుకొని 57 నెలల కాలంలో మీ అన్న ప్రభుత్వం చెల్లించిన పూర్తి ఫీజుల మొత్తాన్ని తీసుకుంటే.. ఏకంగా 29.66 లక్షల మందికి పిల్లలకు మంచి జరిగిస్తూ జగనన్న విద్యాదీవెన ద్వారా మాత్రమే రూ.12,609 కోట్లు అక్కచెల్లెమ్మల కుటుంబాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు జూలై నుంచి జూన్ దాకా ఉండే విద్యాసంవత్సరం మొదట్లో, చివర్లోనూ ప్రతి ఏప్రిల్ లో ఒక వాయిదా మనం ఇస్తూ వస్తున్న జగనన్న వసతి దీవెన ద్వారా చెల్లించిన మొత్తం మరో రూ.4275 కోట్లు అని, ఈ ఏప్రిల్ లో వసతి దీవెన కింద విడుదల చేయనున్న మరో 1100 కోట్లు కలుపుకొంటే.. విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు పెట్టిన డబ్బు ఏకంగా రూ.18 వేల కోట్లు వ్యయం చేశామని వెల్లండించారు. పేద పిలల్ల విద్యా కోసం మనందరి ప్రభుత్వం ప్రతి స్థాయిలోనూ విద్యారంగంలో మార్పులు తీసుకొచ్చామని, ప్రాథమిక స్థాయి నుంచి పెద్ద చదువుల వరకు వివిధ పథకాల మీద 57 నెలల కాలంలోనే మనందరి ప్రభుత్వం చేసిన ఖర్చు కేవలం పథకాల మీదనే 73 వేల కోట్లు చేశామని తెలిపారు. ఇది పేద, మధ్య తరగతి కుటుంబాల మెరుగైన జీవితం కోసం మనం చేసిన హ్యూమన్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ అని ఇద్ఘాటించారు. రాబోయే రోజుల్లో మన పిల్లలు పోటీ పడేది ఈ గ్రామం ఆ గ్రామం, ఈ రాష్ట్రం ఆ రాష్ట్రం కాదు, దేశంతో కాదని వీళ్లు ప్రపంచంతో పోటీ పడతారని సీఎం తన ఆకాంక్షను తెలిపారు. ఈరోజు క్వాలిటీతో ఉన్న చదువులే మన పిల్లలకు కావాలి.. దానికి తగ్గట్టు విప్లవాత్మక మార్పులు అమలు చేస్తున్నాం: సీఎం జగన్. గత 30 సంవత్సరాలు తీసుకుంటే, అప్పటికి, ఇప్పటికి తీసుకుంటే వస్తువులు, సేవలు, టెక్నాలజీ అయినా ఎంతగా మారిపోయాయో, మారుతూ వస్తున్నాయో ఇవన్నీ కూడా మనమంతా చూస్తున్నాం. కేవలం అక్షరాలు నేర్చుకోవడం మాత్రమే అనుకొనే చదువులు కాదు.. ఏదో ఒక డిగ్రీ తీసుకుంటే పర్వాలేదని అనుకొనే చదువులు కాదు.. ఈరోజు కావాల్సిన చదువులు క్వాలిటీ చదువులు. ఇవాళ తరం రేపు భవిష్యత్ లో పోటీ ప్రపంచంలో నిలబడి గెలవగలిగే క్వాలిటీ చదువులు మన పిల్లలకు అవసరం. ఈ నిజం, అవసరం తెలుసుకున్నా కాబట్టే మన పిల్లలందరూ భవిష్యత్తులో ప్రపంచంలో అతిపెద్ద కంపెనీల్లో ఉద్యోగాలు సంపాదించుకొనేలా అడుగులు వేస్తూ వచ్చాం. ప్రాథమిక విద్యలో ప్రతి అడుగులోనూ మార్పులు తెచ్చాం. మనం వచ్చిన తర్వాతనే గవర్నమెంట్ బడులు మారాయి. మనం వేసే విత్తనం మరో 10-15 ఏళ్లలో చెట్టు అవుతుంది. మంచిభవిష్యత్ లేకపోతే చెట్టు ఒరిగిపోతుంది. అలాంటిది కాకుండా పిల్లలు పోటీ ప్రపంచంలో ఎదగాలి, పెరగాలి, భవిష్యత్లో అందరికన్నా మన పిల్లలు లీడర్లుగా ఎదగాలి అని అడుగులు వేస్తూ వచ్చాం పిల్లలకు మంచి చేస్తున్న మన పై చంద్రబాబు %ఉ% కో యుద్ధం చేస్తున్నారు గవర్నమెంట్ బడులను మార్చాం. ఇంగ్లీషు మీడియంతో పాటు గవర్నమెంట్ బడుల్లో సీబీఎస్ఈ నుంచి ఐబీ దాకా ప్రయాణం కనిపిస్తోంది. ఇంగ్లీషు మీడియం తెచ్చినందుకు మెచ్చుకోవాల్సింది పోయి.. ఒక చంద్రబాబుతో యుద్ధం చేయాల్సి వస్తోంది, ఈనాడు రామోజీ రావుతో యుద్ధం చేయాల్సి వస్తోంది. ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో యుద్ధం చేయాల్సి వస్తోంది. టీవీ5తో యుద్ధం చేయాల్సి వస్తోంది. వీళ్లందరితో పాటు ఒక దత్తపుత్రుడితో కూడా యుద్ధం చేయాల్సి వస్తోంది. గవర్నమెంట్ బడులు మారాలని ఆరాటపడటం తప్పు. ఇంగ్లీషు మీడియం తేవాలని తపన పడటం తప్పు. ఇంత మందితో యుద్ధం చేయాల్సి వస్తోంది. మనపై యుద్ధం చేస్తున్న వీళ్లు, వీళ్ల పిల్లలు, మనవళ్లు, మనవరాళ్లు కూడా ఏ మీడియంలో చదువుతున్నారని మీలో ఎవరైనా నిలదీస్తే మాత్రం ఏఒక్కరూ తెలుగుమీడియంలో చదువుతున్నారని చెప్పరు.

వాళ్ల పిల్లలేమో ఇంగ్లీషుమీడియం చదవాలి, కానీ మన పిల్లలు ఇంగ్లీషు మీడియంలో చదవాడానికి మీ జగన్ అడుగులు వేస్తే మాత్రం తెలుగు భాష అంతరించి పోతుందని ఏకంగా యాగీ చేస్తూ మనమీద యుద్ధాన్ని ప్రకటిస్తున్నారు.

**పెత్తందారుల కుట్రలు గమనించమని కోరుతున్నా**

పెత్తందార్లయిన వారికో ధర్మమట. పేదలైన మీకో ధర్మమట. వారి పిల్లలకు ఓ బడి అంట. మన పిల్లలకు ఇంకో బడట. వారి చదువులు వేరట, మన చదువులు వేరట. పెత్తందార్లుగా వారుండాలట. పనివారిగా మనం ఉండాలట. పరిశ్రమలు వారివట. కార్మికులుగా మాత్రమే మనమట. సామ్రాజ్యాలన్నీ వారివట. సామాన్యులుగా మాత్రమే మనం మిగిలిపోవాలట.వారి పిల్లల చేతుల్లో ట్యాబులుండొచ్చు. స్మార్ట్ ఫోన్లు ఉండొచ్చు. కానీ మన పిల్లల చేతుల్లో మాత్రం మీ జగన్ పిల్లలకు ట్యాబులిస్తే మాత్రం పిల్లలు ట్యాబుల్లో ఏమేమో చూస్తూ చెడిపోతున్నారని యాగీ చేస్తారు. ఇవన్నీ ఎప్పటికీ మన పిల్లలు పేదలుగానే ఉండిపోవాలి అని కోరుకొనే పెత్తందారీ మనస్తత్వానికి ఇవన్నీ నిదర్శనాలుగా మన కళ్ల ఎదుటే కనిపిస్తున్నాయి.ఇప్పుడు విద్యారంగంలో కూడా వారికి, మనకు మధ్య జరుగుతున్నది ఒక యుద్ధం. క్లాస్ వార్ జరుగుతోంది. పెత్తందార్లకు, పేదలకు మధ్య యుద్ధం, డబ్బులున్న వారికి ఒక చదువులు, డబ్బుల్లేని వారికి మరో చదువులుగా జరుగుతున్న యుద్ధం.సంస్కరణలు, క్వాలిటీ ఎడ్యుకేషన్ లేకపోతే, ఈ విప్లవానికి అడుగులు ముందుకు పడకపోతే కూలీల పిల్లలు కూలీలుగానే, పనివారు పనివారుగానే, పేద సామాజిక వర్గాల పిల్లలు అదే పేదరికంలో మిగిలిపోయే ప్రమాదం ఉంది. అందుకే ఈ విప్లవం, తిరుగుబాటు జరగాలి. ఈ సంస్కరణలు వేగంగా అడుగులు పడుతూ పోవాలి. విదేశాల్లో గొప్ప గొప్ప విశ్వవిద్యాలయాల్లో ఉన్న కోర్సులు సైతం ఆన్ లైన్ లో పిల్లలకు అందుబాటులోకి తీసుకురావడం వరకు ప్రతి ఒక్కటీ విప్లవాత్మక మార్పు. ఇవన్నీ 57 నెలల కాలంలోనే శ్రీకారం చుట్టాం. అందుకోసమే మన జగన్నాథ రథం కదులుతోంది. అందులో భాగంగానే స్కూల్ ఎడ్యుకేషన్ లో సీబీఎస్ఈ నుంచి ఐబీ వరకు అడుగులు పడుతున్నాయి. 3వ తరగతి నుంచే సబ్జెక్ట్ టీచర్ విధానాన్ని తీసుకొచ్చింది మీ అన్న పరిపాలనలోనే. ఏకంగా 3వ తరగతి నుంచే టోఫెల్ ఓరియెంటేషన్ తో శిక్షణ ఇచ్చే కార్యక్రమం జరుగుతోంది ఈ 57 నెలల కాలంలోనే. మొట్ట మొదటి సారిగా గవర్నమెంట్ బడుల పిల్లలకు బైలింగ్వల్ టెక్స్ట్ బుక్స్ మన పిల్లల చేతుల్లో కనిపిస్తున్నది కూడా ఈ 57 నెలల కాలంలోనే. ఇలా దాదాపు 2 వేల కోర్సులు. ప్రఖ్యాత యూనివర్సిటీల్లో ఉన్న కోర్సులన్నీ ఆన్ లైన్ ద్వారా మన కరిక్యులమ్ లో భాగాలై చదువులు చెబుతూ పరీక్షలు పెట్టి పిల్లలకు సర్టిఫికెట్లు కూడా వాళ్లే ఇచ్చేట్టుగా మొట్ట మొదటి సారి అడుగులు పడింది కూడా కేవలం ఈ 57 నెలల్లోనే. ఈ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. దేవుడి దయ ప్రజలందరి చల్లని దీవెనలతో ఇంకా మంచి చేసే కార్యక్రమం గొప్పగా రావాలి, జరగాలిని కోరుకుంటున్నా.




## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా గ్రామస్తులంతా పార్టీలకు అతీతం సహకరించాలి

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా గ్రామస్తులంతా పార్టీలకు అతీతం సహకరించాలని ఎస్సై జి నరేష్ పేర్కొన్నారు. మండలంలోని కుర కాళ్ళపల్లిలో శుక్రవారం ఓటు హక్కు పై అవగాహన సదస్సును ఎస్సై జి.నరేష్ నిర్వహించారు. గ్రామస్తులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్సై మాట్లాడుతూ పవిత్రమైన ఓటు హక్కును ప్రలోభాలకు లోను కాకుండా వినియోగించుకోవాలన్నారు. నచ్చిన వ్యక్తికి, ఇష్టమైన పార్టీకి స్వేచ్ఛగా ఓటు వేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు . అందుకు తగ్గ వాతావరణం కల్పించేందుకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఎవరి పైనైనా కేసు నమోదైతే అది ఎప్పటికీ తొలగిపోదన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా గ్రామస్తులంతా పార్టీలకు అతీతం సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లి ప్రసాదు, మాజీ జడ్పిటిసి కాదా ప్రభాకర్ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంగళగిరి ఇన్‌ఛార్జిని మార్చిన వైసీపీ

(మొదటిపేజీ తరువాయి)

కార్యదర్శి నారా లోకేశ్ పోటీ చేస్తుండటంతో ఆయన్ను ఎలాగైనా ఓడించాలని ఓ వైపు కుటిల యత్నాలు చేస్తోన్న సీఎం జగన్.. దీని కోసం రకరకాల ఎత్తులు వేస్తున్నారు. మంగళగిరి ఇన్‌ఛార్జిలను ముచ్చటగా మూడోసారి మార్చారు. ప్రస్తుత ఇన్‌ఛార్జి గంజి చిరంజీవికి షాక్ ఇచ్చిన సీఎం.. ఆయన అభ్యర్థిత్వాన్ని తప్పించారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు కోడలు, మంగళగిరి మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల కుమార్తె మురుగుడు లావణ్యను మంగళగిరి అభ్యర్థిగా ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కేను సీఎంవోకు పిలిచి జగన్ చర్చించారు. అసంతృప్తితో ఉన్న ప్రస్తుత ఇన్‌ఛార్జి గంజి చిరంజీవి ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. లావణ్య అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిన సీఎం.. కలిసికట్టుగా పనిచేసి ఆమెను గెలిపించుకు రావాలని ఆదేశించినట్టు సమాచారం.

## మోదీతో దీదీ భేటీ..

(మొదటిపేజీ తరువాయి)

ప్రతినిధులతో మాట్లాడారు. రాష్ట్రపతి లేదా ప్రధానమంత్రి రాష్ట్రాన్ని సందర్శిస్తే సీఎం వెళ్లి వారిని కలవడం ఓ ప్రొటోకాల్ అన్నారు. ఇది మర్యాదపూర్వక భేటీయేనని.. రాజకీయ అంశాలేవీ చర్చించలేదన్నారు. ఎందుకంటే ఇది రాజకీయ సమావేశం కాదని చెప్పారు. ఇదిలాఉండగా.. తమ రాష్ట్రానికి కేంద్రం నుంచి రూ.1.18లక్షల కోట్ల బకాయిలు రావాలని తృణమూల్ కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. 2022 మార్చి నుంచి పెండింగ్‌లో ఉన్న దాదాపు 30 లక్షల మంది నరేగా కార్మికులకు ?2,700 కోట్ల బకాయిల చెల్లింపును రాష్ట్ర ప్రభుత్వం సోమవారమే ప్రారంభించింది.

## అటువంటి ప్రచారాలకు దూరంగా ఉండండి.. పార్టీలకు 'ఈసీ' హెచ్చరిక

(మొదటిపేజీ తరువాయి)

గతంలో నోటీసులు అందుకున్న స్టార్ క్యాంపెయినర్లు, అభ్యర్థులు మరింత బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొంది. ప్రార్థనా మందిరాలను ఉద్దేశపూర్వకంగా ప్రచారానికి వాడుకోవద్దని ఈసీ స్పష్టం చేసింది. ప్రచారంలో మర్యాదపూర్వకంగా, నైతిక బాధ్యతతో వ్యవహరించాలని సూచించింది. సమస్యలే ప్రధానాంశాలుగా ఎన్నికల్లో ముందుకెళ్లాలని తెలిపింది. సామాజిక మాధ్యమాల్లోనూ జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పింది. ప్రత్యర్థులను దూషించే, కించపరిచే పోస్టులకు దూరంగా ఉండాలని పేర్కొంది. విభజనవాదం, వ్యక్తిగత దాడులకు బదులు నైతికమైన, గౌరవప్రదమైన రాజకీయ చర్చలను ప్రోత్సహించాలని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ సైతం ఇటీవల పార్టీలకు సూచించారు.

**ఓటర్లకు ఆ హక్కు ఉంది: ఎన్నికల సంఘం**

ప్రచార కార్యక్రమాల్లో చిన్నారులను ఎట్టి పరిస్థితుల్లోనూ భాగం చేయొద్దని ఇటీవల అన్ని రాజకీయ పార్టీలకు ఈసీ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. బాల కార్మిక చట్టాలు, నిబంధనలు సరిగ్గా అమలయ్యేలా చూసుకునే బాధ్యత జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులదేనని స్పష్టం చేసింది. ఎన్నికల సందర్భంగా నేతలు ఇచ్చే హామీల అమలు సాధ్యాసాధ్యాల గురించి తెలుసుకునే హక్కు ఓటర్లకు ఉందని, అదేవిధంగా మేనిఫెస్టోలో హామీలు ఇచ్చే హక్కు పార్టీలకూ ఉంటుందని సీఈసీ రాజీవ్‌కుమార్ ఇటీవల పేర్కొన్నారు. లోక్‌సభ, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై ఈసీ అధికారులు రాష్ట్రాల్లో వరుస పర్యటనలు చేస్తున్నారు.

## బాబు నీచుడు.. పవన్ కల్యాణ్ ఓసైకో.. లక్ష్మీపార్వతి

(మొదటిపేజీ తరువాయి)

75 ఏళ్ల ముసలి చంద్రబాబుపై అరవై కేసులు వున్నాయి.ఎలా నమ్మావ్ పవన్. నీ బలహీనతతో కాపు సామాజిక వర్గాన్ని అవమాన పరిచావు. నీ బలహీనతను చంద్రబాబు బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. నీ బలహీనత ఏంటో అర్థం కావడం లేదు. ఎప్పుడైనా కాపు సామాజిక వర్గానికి మేలు చేశావా?. మీ బాస్ రెండు ఎకరాల నుంచి 6 లక్షల కోట్లకు ఎలా ఎదిగారు?" అంటూ లక్ష్మీపార్వతి ప్రశ్నించారు. "పవన్ కల్యాణ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి. నీచుడైన చంద్రబాబు ఉచ్చులో పడ్డాడు. చంద్రబాబు అధికారంలోకి వస్తే ఏపీకి ప్రమాదం. గత టీడీపీ పాలనలో ఒక్క అభివృద్ధి పని జరిగిందా?. అప్పుడు ఎన్టీఆర్‌పై దుష్ప్రచా రం చేసిన పచ్చ మీడియా ఇప్పుడు జగన్‌పై గట్టింది. ప్రతి కుటుంబంలో చంద్రబాబు వెన్నుపోటు రాజకీయాలు నడుపుతున్నారు. షర్మిల గురించి అందరికీ తెలుసు. తండ్రిని మోసం చేసిన పార్టీతో జత కలిసింది. మంచి కుటుంబంలో పుట్టిన షర్మిల, సునీత.. ఎందుకు చంద్రబాబు ఉచ్చులో పడ్డారు. ఎన్నికల తర్వాత చంద్రబాబు నైజం బయట

## తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి శంఖారావం సమావేశం



**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఈ రోజు మధ్యాహ్నం 3 గంటలకు మెట్ల రమణబాబు గృహం వద్ద అమలాపురం అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి శంఖారావం సమావేశం నియోజకవర్గం ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశం లో మాట్లాడిన పార్టీ నాయకులు అందురు ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావుకి మొదటి లిస్ట్ లో పార్టీ టికెట్ రానందుకు తీవ్ర ఆవేదన మరియు నిరుత్సాహం తో ఉన్నామని చంద్రబాబు వెంటనే అమలాపురం అసెంబ్లీ పార్టీ టికెట్ ను ప్రకటిచాలి అని ముక్తకంటం తో అధిష్టానానికి విన్నవించుకున్నారు. ఇంచార్జ్ ఆనందరావు మాట్లాడుతూ టికెట్ విషయం లో పార్టీ నేతలు అందరు అధినేత చంద్రబాబు ఆదేశాలకు కట్టుబడి ఉండాలి అని,అధిష్టానం ఆదేశాలను శిరసా వహించాలి అని కోరారు, రాష్ట్ర టిడిపి కార్య నిర్వహాక కార్యదర్శి మెట్ల రమణబాబు మాట్లాడుతూ పార్టీ టికెట్ విషయం లో ఎవరు నిరుచ్చాహం పడవద్దు అని, చంద్రబాబు మనకు తప్పక న్యాయం చేస్తారు అని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. పార్టీ ఆదేశాల ప్రకారం శంఖారావం ఇంటిటికి బాట్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని బూత్, యూనిట్ ,క్లస్టర్ ఇంచార్జ్ లను కోరారు. ఈ కార్యక్రమం లోజిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామినాయుడు,పట్టణ అధ్యక్షులు తిక్కరెడ్డి నేతాజీ, మండల పార్టీ అధ్యక్షులు మల్లుల పోలయ్య, దెందుకూరి సత్తిబాబు రాజు, అరిగేల నానాజీ,జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి నల్ల స్వామి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులుబడుగు సత్యనారాయణ, జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి అధికారి జయ వెంకటలక్ష్మి, రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి కర్రీ రామస్వామి, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి రాజుల పూడి బీముడు, మాజీ జడ్పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ, నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షులు వేగిరాజు వెంకటరాజు,క్లస్టర్ ఇంచార్జ్ కడలి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ బొర్ర వెంకటేశ్వరరావు,మాజీ జెడ్పిటిసి చింత శంకరమూర్తి, మాజీ ఏఎంసీ చైర్మన్ నిమ్మకాయ సూర్యనారాయణ మూర్తి, నిమ్మకాయల చెల్లానాయుడు,రాష్ట్ర తెలుగు మహిళ కోఆర్డినేటర్ మాకిరెడ్డి పూర్ణిమ, మాజీ ఎంపీపీ బుర్ర ఈశ్వరరావు, జిల్లా అగ్నికుల క్షత్రియ అధ్యక్షులు లంకె భీమరాజు,రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పాలమూరి ధర్మపల్, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుత్తుల నాగేశ్వరరావు, నియోజవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు గెల్లా మీనా కుమారి, నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈతకోట నాగేశ్వరరావు,నియోజకవర్గ విభాగ అధ్యక్షులు కంకటల రాంబాబు, అధికారి ,నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు గోలకోటి చిన్న,పెద్దిరెడ్డి రాము,కాట్రూ కృష్ణ, ముత్యాల బాబి,నర్గాని శ్రీను, మండలిక సుబ్రహ్మణ్య శర్మ, కడియం సత్యనారాయణ , నడింపల్లి సుబ్రహ్మణ్య రాజు, మందా గెద్దయ్య, భాస్కర్లా రామకృష్ణ,కుంచె వెంకన్న బాబుశెట్టిబత్తుల దింషాబాబు, ఒంటెద్దు బాబి, చిక్కం పెదబాబు,చీకట్ల ఏసుబాబబు, చిక్కం కాసుబాబు,పోతుల నాగరాజు, నల్ల సుబ్బారావు, దేవరపల్లి వీరేష్ కుమార్, కాసిన బావి, తదుపరి సీనియర్ నాయకులు కార్యకర్తలు, తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్పాదకరంగాల వైపు ఆలోచనలు చేయాలి

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:**

విద్యార్థి దశ నుంచి ఉత్పాదకరంగాల వైపు విద్యార్థులు ఆలోచనలు సాగాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం కమలకుమారి సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఏ మధుసూదన్ రావులు పిలుపునిచ్చారు. కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఈఎండిపి జిల్లా స్థాయి ఎక్స్ పో నిర్వహించారు పాఠశాల హెచ్ఎం గోపాలరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిఈఓ కమల కుమారి ఏపీసి మధుసూదన రావుల మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తుందన్నారు. అందుకే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా 9వ తరగతి విద్యార్థులకు వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. జిల్లాలో 224 ఉన్నత పాఠశాలలో 13000 మంది 9వ తరగతి విద్యార్థులకు ఈఎండిపి ప్రోగ్రాం అమలవుతుందన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక ఆలోచనలను పదును పెట్టి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే దీని ప్రధాన ఉద్దేశం అన్నారు. సమగ్ర శిక్ష ఏఎంఓ పి.రాంబాబు, ఈఎండిపి జోనల్ మేనేజర్ యనమదల నవ్య, జిల్లా సైన్స్ అధికారి జీవి సత్య సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జిల్లా ప్రదర్శనకు పది ప్రాజెక్టులు ఎంపిక అయ్యాయన్నారు. పది ప్రాజెక్టులలో రెండు ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపిస్తున్నట్లు తెలిపారు.%ఎ% ఈనెల 6వ తేదీన రాష్ట్రస్థాయి ఈఎండిపి ప్రాజెక్టుల ప్రదర్శన ఉంటుందని





తెలిపారు. డిసిఇబి సెక్రెటరీ బి. హనుమంతరావు, డైట్ ప్రిన్సిపాల్ కెవి సూర్యనారాయణ, సమగ్ర శిక్ష ఆల్టర్నేటివ్ స్కూల్స్ కోఆర్డినేటర్ డి.రమేష్ బాబు ఎపిఓ డాక్టర్ ఎంఎకే భీమారావు మాట్లాడుతూ పాఠశాలల్లో అమలయ్యే ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ఉపాధ్యాయుల కృషి దాగి ఉందన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అంతకుముందుగా జిల్లాస్థాయి ఈఎండిపి ప్రాజెక్టుల ప్రదర్శనను డీఈవో కమల కుమారి, సమావేశపహాలను ఏపీసి మధుసూదనరావు ప్రారంభించారు. జిల్లాలో వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు తయారుచేసిన 10 ఈఎండీపీ ప్రాజెక్టులను ప్రదర్శించారు మండపేట గౌతమి మున్సిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థుల రూపొందించిన హెూం సర్వీస్ %వఞజూవతీ%, అమలాపురం రూరల్ మండలం పాలగుమ్మి ఉన్నత పాఠశాల విద్యార్థుల రూపొందించిన పర్యాటక ప్రదేశాల కోనసీమ యాప్ రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జి అగ్రహారం ప్రభుత్వ బాలికలు ఉన్నత పాఠశాల, అమలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొత్తపేట విద్యార్థుల రూపొందించిన మూడు ప్రాజెక్టులను ఉత్తమ ప్రాజెక్టులుగా ఎంపిక చేసి మెమొంటో ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం. హరిప్రసాద్, రావులపాలెం ఎంఈవోలు క్రిస్టోఫర్ శ్రీనివాసరాజు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచాయితీ లో అవకతకులపై డ్వామా పీడీ విచారణ..



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గ్రామపంచాయతీలో జరిగిన అవకతవకలు, ఉల్లంఘనలు పై డ్వామా పిడి ఎస్. మధుసూదన్ శుక్రవారం విచారణ ప్రారంభించారు. మండలంలో పసలపూడి గ్రామానికి చెందిన చింతా తమ్మిరెడ్డి పంచాయితీలో అవకతవకలు, ఉల్లంఘనలు పై సమాచార హక్కు చట్ట ప్రకారం, సమాచారాన్ని సేకరించారు . వాటిపై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లాకు ఫిర్యాదు చేసారు. దీనిపై కలెక్టర్ ఆదేశాల మేరకు డ్వామా పీడీ మధుసూదన్ విచారణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ 11 ఆరోపణలతో కూడిన ఫిర్యాదును తమ్మి రెడ్డి కలెక్టర్ కు అందజేశారని, వాటిపై విచారణ చేసేందుకు తాను వచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం తన వద్ద 2021- 22 ఆడిట్ రిపోర్టు మాత్రమే ఉందని, ఫిర్యాదుదారు తమ్మిరెడ్డి 2019- 20 ,2020-21 సంవత్సరాల ఆడిట్ రిపోర్టులను కూడా విచారించాలని కోరడంతో, ప్రస్తుతం అవి అందుబాటులో లేకపోవడంవల్ల, జిల్లా ఆడిట్ అధికారుల నుండి తగిన సమాచారాన్ని తెప్పించుకుని, విచారించనున్నట్లు పిడి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి యమ్. శ్రీనివాసరావు ,పంచాయతీ కార్యదర్శి యమ్. నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దళిత విద్యార్థి సుమేష్ మరణానికి కారణమైన దోషులను కటినంగా శిక్షించాలి

**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్**

ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీసులో ఎ . వో,కి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో సిలై బార గ్రామం లోని రాంపూర్ లోని ఒక పార్కు వద్ద అంబేద్కర్ బొమ్మను పెడుతున్న సందర్భంలో ఘర్షణ జరిగింది. ఈ సందర్భంలో 10వ తరగతి పరీక్ష రాసి ఇంటికి వెళు తున్న దళిత విద్యార్థి అయిన సుమేష్ (17) విద్యార్థిని పోలీసులు కాల్చి చంపారు. మృతి చెందిన సుమేష్ సంబంధించిన సాక్షాలను తారుమారు చేసేందుకు సుమేష్ మృతదేహాన్ని పూడ్చి పెట్టారు. ఈ విషయం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి నిరసిస్తూ ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కానసీమ జిల్లా కలెక్టర్ ఆఫీసులో ఎ. వో,కి దోషులపై కఠిన చర్యలు తీసుకుని చట్టపరంగా శిక్షించాలని సుమేష్ కుటుంబానికి న్యాయం చేయాలని అలాగే ఉత్తర ప్రదేశ్ లో ఉన్న దళిత బడుగు కుటుంబాలకు రక్షణ కల్పించాలని అందుకు వెంటనే రాష్ట్రపతి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున జాతీయ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ ఆదేశాల ప్రకారం ఈరోజు నిరసన తెలియజేసి కలెక్టర్ ఆఫీస్ లో ఎ.వో,కి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ వడ్డీ నాగేశ్వరరావు, అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి, పిసిసి జనరల్ సెక్రెటరీ మాచవరపు శివన్నారాయణ, అయితాబత్తుల సుభాషిని, జిల్లా బీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ కుడిపూడి శ్రీను, ధోనిపాటి విజయలక్ష్మి, రాయుడు గంగాభవాని, రాయుడు వెంకటరమణ, నెల్లి వెంకటరమణ, సాధనాల రాజాజీ, గోడి భాస్కరరావు, కాశి అచ్యుత రామయ్య, సాధనాల శ్రీను, దివి వెంకన్న బాబు, జి. సింహాచలం, సాధన శ్రీను, మేకల రామచంద్రరావు, మెండి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఆర్‌ఈడిసి ఏ.పి బోర్డు డైరెక్టర్ గా అంగాడ సత్యప్రియ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**



ఎన్ ఆర్ ఈ డి సిఏ పి బోర్డు నామిని డైరెక్టర్ గా న్యాయవాది అంగాడ సత్య ప్రియ నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ఇంధన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె విజయానంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఆమె మాట్లాడుతూ నాకు ఈ పదవి బాధ్యతను సమగ్రవంతంగా నిర్వహిస్తాను,అలాగే పదవి రావడానికి కారకులైన ప్రియతమా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు రీజనల్ కో ఆర్డినేటర్ మిథున్ రెడ్డి, రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ ,జిల్లా అధ్యక్షులు జక్కంపూడి రాజా, గ్రీనింగ్ కార్పోరేషన్ రాష్ట్ర చైర్ పర్సన్ చందన నాగేశ్వర్ కు పార్టీ పెద్దలకు అందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నాను అని అన్నారు.ఈ సందర్భంగా పలువురు ఆమెకు నగర ప్రముఖులు,రాజకీయ నేతలు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 11 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షకు గైహాజరు..



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్**: 11 మంది మొదట ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షకు గైహాజరైనట్లు కాలేజ్ ప్రిన్సిపాల్ డివిపవిఎన్ఆర్ రెడ్డి విలేకరులకు తెలిపారు. మండల కేంద్రమైన రాయవరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తెలుగు పరీక్షకు 65 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, 54 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని, 11మంది గైరహాజరైనట్లు ప్రిన్సిపాల్ డివివిఎన్ ఆర్ రెడ్డి తెలిపారు. అలాగే సాంస్క్రిట్ పరీక్షకు 128 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 126 మంది హాజరయ్యారై, ఇరువురు విద్యార్థులు గైరహాజరయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ఎడిటర్ వాయిస్

## తృణమూల్ అరాచక పర్వం

ఒకప్పుడు సంఘ సంస్కరణకు, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తికి, అభ్యుదయ ఆలోచనల వరవడికీ పేరెన్నిక గన్న పశ్చిమ బెంగాల్ %--% ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్ ఏలుబడిలో అరాచక పర్వానికి కేరాఫ్ అడ్రసుగా మారిపోయింది. రాజకీయ ప్రత్యర్థుల ఇళ్లపై దాడులు చేయడం, ఆస్తులు తగలబెట్టడంబీ హత్యలకు, అత్యాచారాలకూ పాల్పడడం తృణమూల్ గూండాలకు నిత్యకృత్యం అయిపోయింది! ఈ అమానుష కాండను అడ్డుకోవాల్సిన పోలీసు వ్యవస్థ నిర్లజ్జగా ఆ రౌడీల అడుగులకు మడుగులొత్తుతోంది. బరితెగిస్తున్న గూండాలకు రక్షణ కల్పించి, బాధితులపైనా, బాధితులకు అండగా నిలబడుతున్న వామపక్ష నాయకులూ, కార్యకర్తలపైనా తప్పుడు కేసులు బనాయిస్తోంది.గత కొద్దికాలంగా సందేశ్ ఖలీ ప్రాంతంలో అధికార పార్టీ ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. షాజహాన్ అనే తృణమూల్ నాయకుడు ఇష్టారాజ్యంగా వ్యవహరించటం, అతడికి జోడీగా శిబు హజ్రా, ఉత్తమ్ సర్దార్ అనే తైనాతీలు చెలరేగిపోవడం సామాన్య జనానికి కంటకప్రాయంగా మారింది. వామపక్ష ప్రభుత్వం గతంలో పేదలకు పంచిన భూములను తృణమూల్ గూండాలు బలవంతంగా లాక్కున్నారు. అడ్డు చెప్పినవారిపై అత్యంత దారుణంగా దాడులు చేశారు. మహిళలను, యువతులను చెరబట్టారు. వారి పార్టీ కార్యాలయాల్లో బంధించి, తుపాకులతో బెదిరించి, పాశవికంగా అత్యాచారాలకు పాల్పడ్డారు. ఈ దురాగతాల్లో షాజహాన్ ప్రత్యక్ష పాత్రధారి! అనేక అమానుష సంఘటనల నేపథ్యంలో ఇటీవల మహిళలు బహిరంగంగానే తమపై జరిగిన అకృత్యాలపై గొంతెత్తారు. తమపై ఎంత దారుణంగా లైంగిక హింస సాగిందో, ఎన్ని బెదిరింపులూ అదిలింపులతో తమను బాధపెట్టారో మీడియా ముందు ఏకరువు పెట్టారు. ఆగ్రహంతో కదలిన ప్రజలు ఎక్కడికక్కడ తృణమూల్ నేతల ఇళ్లపై దండెత్తారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర పోలీసులు చోద్యం చూడ్డం తప్ప దుర్మార్గులపై కేసులు నమోదు చేయకపోవడమే తృణమూల్ మార్కు పాలన. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్ నేతృత్వంలోని బృందం బాధితులను పరామర్శించటానికి వెళ్లినప్పుడు- 144 సెక్షన్ అమల్లో ఉందని, పర్యటన కుదరదని అధికార పక్షానికి కొమ్ముకాసే కహానీలను వినిపించారు. హైకోర్టు జోక్యం చేసుకొని, రోజుల తరబడి 114 సెక్షన్ విధించటానికి వీల్లేదని చెప్పింది. బృందాకరత్ పర్యటనలో బాధిత మహిళలు వినిపించిన స్వీయానుభవాలు తృణమూల్ మూకల అమానుషానికి అద్దం పట్టేవిగా ఉన్నాయి. తన కుమార్తెను టిఎంసి గూండాలు వారం క్రితం అపహరించుకుపోయారని, ఇప్పటివరకూ ఎక్కడ ఉందో జాడ తెలియలేదని అపర్ణాదాస్ అనే మహిళ విలపిస్తూ చెప్పింది. ఇలాంటి వందలాది దుర్మార్గాలూ వెల్లడైనా, పోలీసులు ఒక్క కేసూ నమోదు చేయలేదు. పైగా, సందేశ్ ఖలీలో ఇన్ని అల్లర్లు జరగటానికి సిపిఎం నేత, మాజీ ఎమ్మెల్యే నిరపడా సర్దార్ కారణమంటూ గ్యాంగ్ రేప్ నిందితుడు, తృణమూల్ నాయకుడూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన్ని అరెస్టు చేశారు. తీవ్రంగా హింసించారు. ఆ ప్రాంతపు కీచకుడిగా అవతరించిన షాజహాన్‌ని మాత్రం ముందస్తు బెయిలు ఉందన్న సాకుతో అరెస్టు కూడా చేయలేదు. ఈ తతంగాన్ని గమనిస్తున్న రాష్ట్ర హైకోర్టు కేసును సుమోటోగా తీసుకొంది. పోలీసులు ప్రేక్షక, పక్షపాత పాత్రను వదిలిపెట్టి, నిందితులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించింది. సిపిఎం నేత సర్దార్‌ని బేషరతుగా విడుదల చేయాలని, ఆయన్ని హింసించిన పోలీసులను వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించింది. ప్రజల తరఫున నిర్భయంగా పోరాడుతున్న సర్దార్‌కి తాము అభినందనలు చెబుతున్నామని పేర్కొంది. షాజహాన్‌కి ఎలాంటి ముందస్తు బెయిలూ లేదని, వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించింది. బాధితులకు బాసటగా, అరాచకానికి అడ్డుచక్రంగా వ్యవహరించిన హైకోర్టు చర్య అభినందనీయం. తృణమూల్ కాంగ్రెస్ అరాచక పాలనపై బెంగాల్ ప్రజల్లో గూడుకట్టుకొని ఉన్న అసంతృప్తి, ఆగ్రహం ఇప్పుడిప్పుడే పెల్లుబుకుతోంది. అధికార కావరంతో కన్నూమిన్నూ కానకుండా ప్రవర్తించే నిరంకుశ పాలకులకు ప్రజల చైతన్యమే సరైన జవాబు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

కాకినాడ రూరల్ లో కనీస అవసరాలు కల్పించాలని

# కలెక్టర్‌కు వినతి

**వినతిపత్రం సమర్పించిన టిడిపి జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ, టిడిపి శ్రేణులు**





**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడ రూరల్ నియోజకవర్గం లోని గ్రామాల్లో తెలుగుదేశం నాయకులతో కలిసి 70 రోజులు ఇంటింటికి వెళ్ళి వారి సమస్యలు తెలుసుకోవడానికి వెళ్ళినప్పుడు ప్రతీ గ్రామం లోను కనీస అవసరాలు అయిన త్రాగునీరు లేదని, రోడ్లు లేవని, డ్రైనేజీ లు లేవని, పారిశుద్యం లేదని, వీధి దీపాలు లేవని, స్మశానం లో సరైన సదుపాయాలు లేవని, దోమలు ఎక్కువగా ఉన్నాయని , వైద్య సౌకర్యం కల్పించాలని అదేవిదంగా పంచాయతీ నిధులు అన్యాక్రాంతం అయ్యాయని, వాటిపై సరైన దర్యాప్తు జరిపించి, దోషులకు శిక్షించాలని, వెంటనే పంచాయతీలకి నిధులు విడుదల చేసి, కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ నేడు కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జనసేన శ్రేణులు, టీడీపీ శ్రేణులతో కలిసి నిరసన తెలిపి అనంతరం జిల్లా కలెక్టర్ క్రితిక శుక్ల గారికి తెలుగుదేశం నాయకులు చప్పిడి వెంకటేశ్వరరావు గ, వివై దాసు సీతయ్య దొర తో కలిసి వినతిపత్రం అందించిన కాకినాడ రూరల్ జనసేన, టీడీపీ పార్టీ ల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ .. కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగింది అని తెలిపారు.. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు మరియు తెలుగుదేశం నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు

# టి.డి.పి లో అరాచక శక్తులకు అగ్రస్థానం

## నేలపూడి స్టాలిన్ బాబు

**అంబాజీపేట ( విశ్వం వాయిస్ న్యూస్ )**

డా.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఎంతో ప్రశాంతమైన పి.గన్నవరం నియోజక వర్గానికి తెలుగుదేశం పార్టీ అరాచక శక్తులకు అగ్రస్థానం కల్పిస్తోందని ఎస్.సి,ఎస్.టి మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు నేలపూడి స్టాలిన్ బాబు ఆరోపించారు.గత ఎన్నికలలో టి.డి.పి అభ్యర్థి గా పోటీ చేసి ఓటమి పాలు అయిన ఆయన వైకాపా లో చేరిన తర్వాత తొలిసారిగా శుక్రవారం అంబాజీపేటలో ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.



పి.గన్నవరం నియోజక వర్గం ఎంతో ప్రశాంతమైన నియోజకవర్గమని,ఇక్కడి ఓటర్లు ఎంతో విజ్ఞత కలిగినవారని పేర్కొన్నారు. అయితే టిడిపి టికెట్ విషయంలో ఘర్షణలు చోటు చేసుకోకుంటున్నాయంటే దానికి కారణం విద్వేషాలు, మత కుల ఘర్షణ లు రెచ్చిగొట్టే వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వటం వల్లనే అన్నారు.రాష్ట్రము లో 29 ఎస్సీ,7 ఎస్. టి నియోజకవర్గలలో ఒక్క స్థానం లో కూడా టీడీపీ గెలవదన్నారు. వేరే ప్రాంతానికి చెందిన వ్యక్తిని దిగుమతి చేసుకొని టికెట్ కేటాయిచడం విడ్డూరమన్నారు.ఇటువంటి నాయకులకు ప్రజలు రానున్న ఎన్నికలల్లో తగిన గుణపాఠం చెపుతారన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అర్హులైన పేదలకు దక్కుతుండటంతో, తాను ఆకర్షితుడై వైకాపా లో చేరానన్నారు.నవరత్నాల పథకం ద్వారా ముఖ్యమంత్రి పేదలకు అందిస్తున్న పథకాలు భారత దేశానికే తలమానికంగా నిలిచాయన్నారు.పలు రాష్ట్రాలు ఎ. పి లో అమలవుతున్న సంక్షేమ పథకాలను అధ్యయనం చేస్తున్నారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల వల్ల పేదలకు సైతం ఇంగ్లీషు మీడియం విద్య, అందుతోందన్నారు.ముఖ్యంగా 16 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడం వల్ల పేదలకు సైతం కార్పొరేట్ వైద్యం అందుతోందన్నారు. దళితుల ఆత్మ గౌ ర వ ప్రతీక డాక్టర్ అంబేద్కర్ విగ్రహం విజయవాడ లో నెలకొల్పడం దళిత వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయ ని తెలిపారు. తొలుత పి.గన్నవరం నియోజకవర్గ వైకాపా ఇంఛార్జి విప్పర్తి వేణుగోపాల్ మాట్లాడుతూ ,స్టాలిన్ బాబు లాంటి నాయకుడు ఎంతో గొప్ప నిర్ణయం తీసుకొని వైకాపాలో చేరడం వల్ల పార్టీకి మరింత బలోపేతం అవుతుంది అన్నారు . ఈ సమావేశంలో ఉభయగోదావరి జిల్లాల గ్రీవెన్సు కన్వీనర్ పేరి శ్రీను,జెడ్పిటిసి బూడిద వరలక్ష్మి, ఎం.పి.పి దొమ్మేటి వెంకటేస్వర రావు,వైకాపా మండల అధ్యక్షుడు విత్తనాల శేఖర్,సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్య మోహన్,ఎం.ఎం..శెట్టి, మైలే ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.



## నిత్యవైకుంఠ ద్వార వెంకటేశ్వర స్వామి పంచాహ్నిక బ్రహ్మోత్సవాలు

**భాగంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పూర్తి బందోబస్తు నిర్వహించిన ఎస్సై శ్రీనివాస్ నాయక్**

**కొత్తపేట ఆలమూరు, మార్చి 1. విశ్వం వాయిస్ న్యూస్.**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం చింతలూరు గ్రామంలో జరుగుతున్న నిత్యవైకుంఠ ద్వారం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు అష్టాదళ పాద పద్మారాధన, జల క్రీడోత్సవం, అష్టలక్ష్మి యాగం, యజ్ఞ యాగాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వచ్చిన భక్తులకు సుమారు 3000 మందికి అన్న సమారాధన నిర్వహించారు. అనంతరం సాయంత్రం 4 గం" గరుడ వాహనంపై స్వామివారిని గ్రామోత్సవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ సంస్థల అధినేత ఒంటిపల్లి పాపారావు, వట్టికూటి సతీష్, శ్రీ వెంకటేశ్వర స్వామి మాల ధరించిన సుమారు 50 మంది స్వాములు, కోలాటం నిర్వహించే మహిళలు, అధిక సంఖ్యలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి కలవకుండా ఆలమూరు ఎస్సై శ్రీనివాస్ నాయక్ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.



## రామచంద్రపురంలో బీసీవై పార్టీ ఎన్నికల కార్యాలయం

**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్** భారత చైతన్య యువజన పార్టీ బీసీవై ఎన్నికల కార్యాలయాన్ని పట్టణ ప్రధాన రహదారికి చేరువలో ఉన్న జాన్ విక్టర్ నందా చర్చి కాంపౌండ్ కి సమీపంలో ఏర్పాటు చేసినట్లు ఆపార్టీ అభ్యర్థి బర్ల శ్రీనివాస్ యాదవ్ మీడియాకు తెలిపారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గంలోని ప్రజలందరికీ తాను అందుబాటులో ఉండే విధంగా రామచంద్రపురం పట్టణం నడిబొడ్డులో తన పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించినట్లు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.తన అనుచరుగణం, బంధుమిత్ర సపరివారంతో కలసి ఈఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించినట్లు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.తమ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని సందర్శించేందుకు పార్టీ కార్యకర్తలతో పాటు పురజనులు అందరూ ఆహ్వానితులేనని ఆయన అన్నారు.కావున పట్టణవాసులు తమ భారత చైతన్య యువజన పార్టీ ఎన్నికల కార్యాలయానికి విచ్చేసి ఎల్లవేళలా ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవచ్చని బీసీవై పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.అలాగే గత 40 రోజులుగా బీసీవై పార్టీ తరుపున రెండు ప్రచార ఆటోలను ప్రతి దినం రామచంద్రపురం నియోజకవర్గంలోని వివిధ పల్లె ప్రాంతాలకు పంపించి ఎన్నికల ప్రచారం జరిపిస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.సాంప్రదాయ ప్రాంతీయ పార్టీలకు భిన్నంగా ముందుకు సాగుతున్న బీసీవై పార్టీ యువజన నాయకత్వానికి ఓటర్లంతా మద్దతు పలికి నిస్వార్థమైన అభివృద్ధితో కూడిన పాలన కోసం మన ఎన్నికల గుర్తైన చెరుకు రైతు గుర్తుకు తమ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించవలసిందిగా ఈసందర్భంగా శ్రీనివాస్ యాదవ్ నియోజకవర్గ ప్రజలను కోరారు.

# అనాధ పేద పిల్లలకు అండగా నిలుస్తున్న బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ

**సి.హెచ్ ప్రదీప్ కుమార్, హెల్పర్ జోన్ సహకారంతో ఆర్థిక సహాయం**

**ప్రతి నెలలో భాగంగా పౌష్టికాహార పంపిణీ**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ.ఆర్.టి విభాగంలో మరియు కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ హెచ్.ఐ.వి పాజిటివ్ పిల్లల కొరకు ప్రతి నెల నిర్వహిస్తున్న పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈనెల ఏర్పాటు చేసిన కార్యక్రమాని ఉద్దేశించి సంస్థ కార్యదర్శి తాతపూడి జయశ్రీ మాట్లాడుతూ బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఈనెల రాజమహేంద్రవరం ఏఆర్టి విభాగంలో అనాధ పేద పిల్లల పౌష్టికాహార పంపిణీ కార్యక్రమానికి హెల్పర్ జోన్ సంస్థ వారు మరియు కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అనాధ పేద పిల్లల పౌష్టికాహార పంపిణీ కార్యక్రమానికి ప్రధాన దాత సి. హెచ్ ప్రదీప్ కుమార్ మరియు హెల్పర్ జోన్ వారి ఆర్థిక సహాయం చేశారని ఆమె పేర్కొన్నారు.మరింత మంది దాతలు వీరిని స్ఫూర్తిగా చేసుకుని ఈ కార్యక్రమానికి విరాళాలు అందించాలని ఆమె పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ ఆనంద్, వై.ఆర్.జి చైల్డ్ కేర్ ఫెసిలిటేటర్స్ భారతి,తదితరులు పాల్గొనడం జరిగింది.



## జగబోయే సాధారణ ఎన్నికలకు స్ట్రాంగ్ రూమ్ లు పరిశీలన

**అధికారులు సమక్షంలో అన్ని పార్టీల ప్రతినిధులు పరిశీలన**

**సంతృప్తి వ్యక్తం చేసిన పార్టీ అభ్యర్థులు**



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్** జరగబోయే సాధారణ ఎన్నికలు విషయంలో అధికారులు ముందస్తు భాగంగా ఏర్పాట్లు.స్థానిక పట్టణంలో వి ఎస్ ఎమ్ ఇంటర్ మీడియట్ కళాశాలలో బి బ్లాక్ లో వున్న గదులను సిగ్మెంట్, హెచ్ ఓ పి మరియు అసంబ్లీ నియోజకవర్గం ఏ పి ఎల్ ఏ సంబందించిన తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ గా మరియు ఎన్నికలులో పోటీచేసే అభ్యర్థులు ఖరారు అయిన తరువాత జరుగు ఈ వి ఎమ్ కమిషన్ కార్యక్రమమునకు అలాగే పోలింగ్ సిబ్బందికి జరుగు శిక్షణ తరగతులకు, ఎన్నికలు జరుగు ముందు రోజు వరుకు డిస్టెబ్యూషన్ మొదలగు కార్యక్రమాలకు సంబందించి కళాశాల తరగతి గధులు ఉపయోగకరంగా ఉన్నాయా లేదా అని నియోజకవర్గంలో వున్న అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరైనారు. ఈసందర్బంగా అన్ని పార్టీల ప్రతినిధులు తరగతి గదులు విష్యంలో స్వయంగా పరిశీలించిన తరువాత సంతృప్తి వ్యక్తం చేసారు.ఈకార్యక్రమానికి ఇండియన్ కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ ఎస్,బహుజన సమాజ్ పార్టీ,భారతీయ జనతా పార్టీ,తెలుగు దేశం పార్టీ,వై ఎస్ ఆర్ పార్టీ, జనసేన పార్టీల తరుపున పార్టీ ప్రతినిధులుతో పాటు ఓటరు నమోదు అధికారి ఈ ఆర్ ఓ మరియు ఆర్ డి ఓ,ఎమ్ ఆర్ ఓ మరియు పోలీస్ డిపార్ట్ మెంట్ తరుపున రామచంద్రపురం సి ఐ,ఎస్ హెచ్ పాల్గొన్నారు.

# ఎంపీ భరత్‌పై విమర్శించే అర్హత మీకు ఎక్కడిది

**భరత్ పై దుష్ప్రచారం చేస్తే..**
**మీ అవినీతి భాగోతం బయట పెడతాం**
**కమీషన్లకు కక్కుర్తిపడేది మీరు..**
**అధికార దాహం మీకే..**
**రాజమండ్రిలో ఎవరేమి అభివృద్ధి చేశారో తేల్చుకుందామా..**
**మీడియా సమావేశంలో టీడీపీ నేతలపై వైసీపీ నేతలు ఫైర్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాజమండ్రి నగరంలో అభివృద్ధిని శరవేగంతో పరుగులు పెట్టిస్తున్న ఎంపీ మార్గాని భరత్ రామ్ పై దుష్ప్రచారం, లేనిపోని అవాకులు చెవాకులు మాట్లాడితే ఖబడ్దార్ అంటూ ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)లను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. శుక్రవారం రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వైసీపీ నేతలు ప్రవీణ్ చౌదరి, కొల్లి వినయ్, బిల్డర్ చిన్నా మాట్లాడారు. రాజమండ్రి నగరంలో ఆదిరెడ్డి అప్పారావుకు రాజకీయ గురువు టీడీపీ సీనియర్ లీడర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అని..గురువుకే పంగనామాలు పెట్టిన ఘన చరిత్ర అప్పారావుది అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి ఎమ్మెల్సీ పదవి తీసుకుని..ఆనక టీడీపీలో చేరిపోయిన అవకాశవాది అప్పారావుదని విమర్శించారు. సైకిల్ పై సామాన్య వ్యక్తిగా జీవనం సాగిస్తూ నేడు వందల కోట్లు సంపాదించాడంటే..ఆయన అక్రమార్జన, అక్రమ వ్యాపారాలు నగరంలో అందరికీ తెలిసినవే అన్నారు. అటువంటి మీరు ఎంపీ భరత్ ను అనడానికి ఏ మాత్రం సరిపోరని, అనడానికి అర్హత కూడా లేదన్నారు. రాజమండ్రి నగరాన్ని ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దుతుంటే..ప్రతీ పనిలో 25 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని బురద చల్లుతారా..కమీషన్లు తీసుకోవడం మీకు అలవాటని ఆరోపించారు. ఒక్క శాతం కమీషన్ అయినా తీసుకున్నట్టు నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటానని ఎంపీ భరత్ చెప్పారని..అదీ నిజాయితీ గల నాయకుడు, దమ్మున్న నాయకుడి లక్షణం అన్నారు. ఈర్ష్య, అసూయలతో కాకుండా సద్విమర్శలు చేస్తే తప్పులేదన్నారు. మీరు అక్రమార్జనకు పాల్పడుతూ, అధికారాన్ని అడ్డుపెట్టుకుని కమీషన్లు పీక్కుతినే మీరు..వైసీపీ వాళ్ళు గజదొంగలని ఆరోపిస్తుంటే..దొంగే దొంగ అన్నట్టు ఉందన్నారు. పచ్చ కామెర్లోడికి లోకమంతా పచ్చగా ఉన్నట్లే..ఎంపీ భరత్ ఏ అభివృద్ధి చేసినా 'అవినీతి అవినీతి' అనడం మీకు అలవాటయిందన్నారు. ఆరోపణలు కాదు..ఆధారాలతో నిరూపించండి అని సవాల్ విసిరారు. మరోసారి ఎంపీ భరత్ గురించి నోటికొచ్చినట్టు విమర్శలు చేస్తే..ఆదిరెడ్డి అప్పారావు, వాసు అక్రమార్జన, ఆ కుటుంబ కమీషన్ల వ్యవహారం ఆధారాలతో సహా ఇంటింటికీ వెళ్ళి ప్రచారం చేస్తాం..కరపత్రాలు ముద్రించి మరీ బహిరంగంగా పంపిణీ చేస్తాం ఖబడ్దార్ అని వైసీపీ నేతలు చాలా ఘాటుగా హెచ్చరించారు. మీరేమి చెప్పాలను కున్నా గోదావరి గట్టుపై ఉండే బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ కు చెప్పుకోండి నమ్ముతారు.. అంతే కానీ నగర ప్రజలు మీ మాటలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. మా నాయకుడు భరత్..రేపు జరగబోయే ఎన్నికలలో 30 వేల ఓట్ల మెజారిటీతో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమని..రాసిపెట్టుకోండని ధీమా వ్యక్తం చేశారు. ముందు నగర వాసులంతా 'మా రాజమండ్రి ఎమ్మెల్యే భవానీ ఎక్కడా' అని అడుగుతున్నారు..వారికి సమాధానం చెప్పండి అన్నారు. ప్రజలకు సేవ చేయడానికి ప్రజాప్రతినిధిగా ఎన్నుకుంటే ఆమెను కనబడనీయకుండా దాచేస్తారా?..ఇదేనా మహిళలకు మీరిచ్చే విలువ అని వారు ప్రశ్నించారు. గత రెండు దశాబ్దాలుగా మీ కుటుంబ సభ్యులే కదా మేయర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పదవులు అనుభవించింది. నగరానికి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పగలరా అని ప్రశ్నించారు. ఎంపీగా భరత్ ఏమి చేశారో చెప్పమంటే..మేము కాదు నగర వాసులే చెబుతారు..అదీ భరత్ సత్తా అన్నారు. ఇకనైనా అసత్యాలు, లేనిపోని విమర్శలు మానుకోకుంటే మీ అవినీతి భాగోతాన్ని బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. వాసుకు ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. గత పుష్కరాలకు రాజమండ్రి అభివృద్ధికి రూ.2 వేల కోట్లు అప్పటి ప్రభుత్వం మంజూరు చేస్తే వారి ఖాతాల్లో వేసేసుకున్నారని ఆరోపించారు. మీరెన్ని రకాలుగా కుట్రలు, కుతంత్రాలు పన్నినా భరత్ కు ఒక విజన్ ఉంది..ఆ దిశగానే నగర అభివృద్ధి జరుగుతోందన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నేతలు గారా చంటి, ఉప్పునూరి దుర్గా ప్రసాద్, టేకుమూడి సూరిబాబు, ఉదయ్ రాణా పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...




కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం 02 మార్చి 2024

04

www.viswamvoice.com


# ఆటో కార్మికులకు అండగా వైఎస్సార్సీపీ

## - ఆటోస్టాండ్ ప్రారంభోత్సవ సభలో ఎంపీ భరత్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

ఆటో కార్మికులకు అండ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని, వారి నమ్మకం జగనన్న అని రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ మార్గాని భరత్ రామ్ అన్నారు. శుక్రవారం నగరంలోని గోకవరం బస్టాండు సమీపంలో సుబ్రహ్మణ్యం మైదానం వద్ద మహాత్మా గాంధీ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆటో స్టాండ్ వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ స్టాండ్ ను వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ నేత ఎన్వీ శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి పూర్తిగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రాజమండ్రి నగరంలో అన్ని రంగాల కార్మికులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటానని చెప్పారు. గొప్పలు వద్దు..జరిగిన అభివృద్ధిని వివరించి పార్టీ విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. నాకు ఓటు వేయమని అడగట్లేదని, అభివృద్ధికి ఓటు వేయమని కోరుతున్నానని ఎంపీ భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి అజ్జరపు వాసు,నక్కా శ్రీనగేష్, కాంతా పాటిల్, రామారావు, సురేష్, బంగారయ్య, ఆటో ఓనర్స్, డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.



# 2500కోట్ల చీటింగ్ చేసిన జగన్ కి వ్యతిరేకంగా భవననిర్మాణ కార్మికుల ధర్నా

భవననిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు పథకాలు కొనసాగించాలని నినాదాలు

2019 నుండి భవననిర్మాణ కార్మికులకు జగన్ ప్రభుత్వం సంక్షేమం ఏమిటో చెప్పాలని సవాలు

**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

భవననిర్మాణ రంగంలో పనిచేసే 53 రకాల వృత్తుల కార్మికులు 25 లక్షల కుటుంబాలకు జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల నుండి అన్యాయం చేస్తున్నాడని, కార్మికులు దాచుకున్న సొమ్ము 2500 కోట్లు అక్రమంగా చట్ట విరుద్ధంగా తరలించారని, 2019 నుంచి నష్టపరిహారాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి తక్షణం చెల్లించాలని, సంక్షేమ పథకాలను నిలుపుదలచేస్తూ ఇచ్చిన 1214 సర్కులర్ మెమోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుభందం ఆధ్వర్యంలో ధర్నాచౌక్ నుండి ర్యాలీగా వచ్చి కాకినాడ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు, కార్మికులకు మధ్య తోపులాట జరిగింది. ఈ ధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి, సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు చెక్కల రాజ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం మీద ఆధారపడకుండా స్వయం ఉపాధి పొందుతున్న నిర్మాణరంగ కార్మికులు దాచుకున్న లేబర్ సెస్ నిధులను జగన్ ప్రభుత్వం పవర్ కార్పొరేషన్ పేరుతో తరలించుకుపోయి సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా, సంక్షేమ చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా కార్మికుల, కూలీల సొమ్ము కాజేసి చీటింగ్ చేసారని విమర్శించారు. కార్మికుల సంక్షేమ పథకాలను నిలుపుదల చేయాలని స్వయానా ముఖ్యమంత్రి జగన్ 1214 మెమో ద్వారా ఆదేశించడంతో సహజ, ప్రమాద మరణాలలో గాయపడిన, చనిపోయిన కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణ సామాగ్రి ధరలు విపరీతంగా పెరగడంతో క్రీడాయ్ సంస్థలో బిల్డర్లు సైతం నిర్మాణాలు నిలుపుదల చేయడంతో పనులు దొరక్క ఇతర రాష్ట్రాలకు వలసలు పోవాల్సినటువంటి పరిస్థితులకు జగన్ ప్రభుత్వమే కారణమన్నారు. 2019 నుండి జగన్ ప్రభుత్వం భవననిర్మాణ కార్మికులకు చేసిన సంక్షేమం ఏమిటో చెప్పాలని సవాలు విసిరారు. మానవత్వం లేకుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడిన జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నాకు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ మద్దతు తెలిపుతూ, అధికారంలోకి రాగానే 100 రోజుల్లో సంక్షేమబోర్డును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలు చేర్చాలని సంఘం నాయకత్వం సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చింతల సత్యనారాయణ, కిర్లంపూడి భవన్ నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జీవ, బోరా సత్తిబాబు, కార్పెంటర్ల సంఘం నాయకులు చక్రం, తాపీ మేస్త్రీల సంఘం నాయకులు చికట్ల సాంబశివ, కరప భవన నిర్మాణ సంఘం నాయకులు సురేష్, చేబ్రోలు వెంకటరమణ, నందేశ్వరరావు, కరణం విశ్వనాథం, కుంచే చిన్న, శివయ్య, జట్ల రెడ్డి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, దారపురెడ్డి క్రాంతి, వర్కింగ్ కమిటీ సభ్యులు నక్కెళ్ల శ్రీను, షేక్ పద్మ, నర్ల ఈశ్వరి, టి.రాజా, మెడిశెట్టి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.




# క్రైట్ విద్యాసంస్థల ఆధీనంలో "భేటీ బచావో" బేటి పడావో " అనే నినాదంతో ర్యాలీ



**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

2015లో, దేశంలో లింగ వివక్ష మరియు మహిళా సాధికారత ఆందోళనలను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం బేటీ బచావో, బేటీ పఢావో (%దీదీద్రూ%) పథకాన్ని ప్రవేశపెట్టింది. బేటీ బచావో, బేటీ పఢావో అనే పేరు 'ఆడపిల్లను రక్షించండి, ఆడపిల్లను చదివించండి' అని అనువదిస్తుంది. లింగ పక్షపాతానికి వ్యతిరేకంగా పౌరులకు అవగాహన కల్పించడం మరియు బాలికల సంక్షేమ సేవల సామర్థ్యాన్ని మెరుగుపరచడం ఈ పథకం లక్ష్యం.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన భేటీ బచావో భేటీ పడావో పథకాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లడం ఈ ర్యాలీ ఉద్దేశమని క్రైట్ విద్యాసంస్థలమేనేజింగ్ డైరెక్టర్ పోతుల ఐశ్వర్య తెలిపారు .ఈ సందర్భంగా భానుగుడి సెంటర్ నుండి జగన్నాధపురం బ్రిడ్జి వరకు సుమారు 1700 మంది విద్యార్థిని విద్యార్థులతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థిని విద్యార్థులు దేశానికి మోడీ గర్వకారణం, బిజెపి గెలిపి భారత గెలుపు అనే ప్లే కార్డులతో ,నినాదాలతో, ర్యాలీ మారు మోగింది. ఈ సందర్భంగా క్రైట్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పోతుల ఐశ్వర్య, క్రైట్ ప్రిన్సిపల్ డి రేవతి, ఔట్రీచ్ డైరెక్టర్ సురేఖ రావు పాల్గొని మాట్లాడుతూ ఆడపిల్లల పుటిక భవిష్యత్తు ఎదుగుదల కోసం ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు మోదీ ప్రభుత్వానికి ఈ సందర్భంగా పూర్తి మద్దతు ప్రజల ద్వారా ఉంటుందని అందులో భాగంగా క్రైట్ విద్యాసంస్థల మద్దతు కూడా ఉంటుందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో క్రైట్ విద్యాసంస్థల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర , సిబ్బంది పాల్గొన్నారు.

# చప్పిడి వారి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శన



**కొత్త పేట మార్చి 1. విశ్వం వాయిస్ న్యూస్**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం ఆవిడి గ్రామంలోని చప్పిడి వారి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మధుసూదన్ రావు సందర్శించారు. నాడు నేడు ఫేజ్ 2 కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనుల వివరాలను హెచ్ ఎం కె. అరుణశ్రీని అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఎలక్ట్రికల్ వైరింగ్, ఆర్వో ప్లాంట్స్, ఐఎఫ్ పి, పనులను పరిశీలించారు. ఆయన వెంట సి అర్ పి లు బాలు, రాజ్ కుమార్ కాజా బాబు తదతరులు ఉన్నారు.

# క్వారీప్రాంత ప్రజల విజయం

- క్వారీ గోతులు పూడ్చేందుకు యజమానులు అంగీకరించారు
- యజమానులతో కమిషనర్ జాయింటు మీటింగ్
- రూ.7 లక్షలతో సున్నంబట్టి లేఅవుట్ వీధిలో వీధి లైట్లు ఏర్పాటుకు హామీ
- స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రె కొండబాబు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

ప్రమాదకరంగామారి మనుషుల ప్రాణాలు తీస్తున్న క్వారీ గోతులను పూడ్చేందుకు క్వారీ యజమానులు అంగీకరించారని రాజమండ్రి నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు తెలిపారు. క్వారీ యజమానులతో కలిపి తమకు తొలిసారిగా కమిషనర్ కె.దినేష్ కుమార్ జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేశారని ,ఆ సమావేశంలో యజమానులు క్వారీ గోతుల్లో నీరు తోడించి పూడ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారని చెప్పారు.రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొండబాబు మాట్లాడుతూ మృత్యుకుహరాలుగా మారిన క్వారీ గోతులను పూడ్చాలని 2011 నుంచి తాను న్యాయపోరాటం చేస్తున్నట్లు తెలిపారు. కమిషనర్ దినేష్ కుమార్ చొరవతో ఎట్టకేలకు యజమానులు అక్కడ ఉన్న పరిస్థితిని అర్థం చేసుకుని సమస్యను పరిష్కరించడానికి అంగీకరించారన్నారు.తొలుత నీరు తోడితే క్వారీల సరిహద్దులు కనిపిస్తాయని వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి తర్వాత మట్టితో పూడ్చడానికి చర్యలు చేపడతామని యజమానులు చెప్పారని కొండబాబు వివరించారు. ఇప్పటికే సున్నంబట్టి లేఅవుట్ వీధిలో మూడు అడుగులు ఉన్న రోడ్డును 15 అడుగులకు విస్తరించారని తెలిపారు.అక్కడ రాత్రి పూట రక్షణ కోసం రూ.7 లక్షల వ్యయంతో విద్యుత్ స్తంభాలు వేసి లైట్లు వెలిగించడానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ దినేష్ కుమార్ హామీ ఇచ్చారని కొండబాబు పేర్కొన్నారు. సుబ్బారావునగర్ గోతుల పక్కనే ఉన్న మూడు నివాస గృహాలు తొలగించి వారికి వేరేచోట పట్టాలు ఇస్తామని కూడా అంగీకరించారని చెప్పారు.ఆతర్వత అక్కడ క్వారీ యజమాని రక్షణ గోడ నిర్మిస్తారని తెలిపారు.ఇంతకాలంగా తన పోరాటానికి మద్దతు పలికిన స్థానిక ప్రజలకు, మీడియాకు, అధికారులకు బర్రే కొండబాబు ధన్యవాదాలు తెలియచేశారు.ఇది తన ఒక్కడి విజయం కాదని అందరి విజయమని చెప్పారు.త్వరలో విజయోత్సవం నిర్వహిస్తామన్నారు.అయితే తన ఉద్యమాన్ని తాత్కాలికంగా విరామం ఇచ్చామని, యజమానులు మాట తప్పితే మళ్ళీ ఉద్యమం తీవ్రస్థాయిలో ఉంటుందని కొండబాబు హెచ్చరించారు.విలేకరుల సమావేశంలో గారా చంటిబాబు, స్టీవెన్ సన్,జాన్ చార్లెస్,జిగటాల మరియ,మలక వరలక్ష్మి,యాళ్ళ శాంతకుమారి, కూనపాటి పేరమ్మ,హిబ్రా సోనీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత

## పంచాయతీరాజ్ చాంబర్ ఆధ్వర్యంలో ధర్నా

**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని పంచాయతీల అభివృద్ధికి నిధులు, అధికారాలను తక్షణమే ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ధర్నాకు ర్యాలీగా వస్తున్న సర్పంచ్లను జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకొని కార్యాలయంలోనికి వెళ్లకుండా భారీకేడ్లను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో సర్పంచులకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. అప్పటికే జనసేన టీడీపీకి చెందిన నాయకులు అక్కడికి హాజరు కావడంతో ఈ ఉద్రిక్తత బాగా పెరిగింది. దీంతో పోలీసులలో అసహనం పెరిగి కలెక్టరేట్ లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. కొంతసేపు పోలీసులకు, రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ భారీ నినాదాలు చేశారు.



ఈ సందర్భంగా ధర్నా ఉద్దేశించి రాష్ట్ర పంచాయతీ ఛాంబర్ అధ్యక్షుడు వైవిబీ రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మీలు ప్రసంగించారు. గత మూడేళ్లుగా తమ గ్రామాలలో అభివృద్ధికి నోచుకోకపోగా రోడ్లు, కాలువలు, తాగునీరు, వీధి దీపాలు వంటివి ప్రజలకు సమకూర్చలేక ఉత్సవ విగ్రహాలుగా మా సర్పంచ్ల మిగిలిపోయామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఓటు వేసిన ప్రజలను మమ్మల్ని తిడుతున్న ఏమి చేయలేకపోతున్నామని దీనికి కారణం పంచాయతీలకు ఇవ్వాల్సిన వాటా నిధులు ఇవ్వకపోగా ఇతర ఆదాయం ద్వారా వచ్చే తమ సొంత నిధులను, కేంద్ర ప్రభుత్వం తమ గ్రామాల అభివృద్ధి కోసం పంపిన 14, 15వ ఆర్థిక సంఘం నిధుల వేల కోట్ల రూపాయలను రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం దొంగిలించి తన సొంత పథకాలకు అవసరాలకు దారి మళ్లించి వినియోగించుకుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.




అంతేకాక గ్రామ వాలంటీర్లు, సచివాలయ గృహసారథులు, కన్వీనర్లను కొత్తగా ప్రవేశపెట్టి పంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల హక్కులు, అధికారాలను తొక్కిందన్నారు. తమ న్యాయమైన పోరాటానికి మద్దతిచ్చిన టీడీపీ, జనసేన వారికి వారు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులు ఇవ్వటం లేదని అందువల్ల జగన్, వైసీపీలను ఓడించి రాష్ట్రాన్ని కాపాడాలంటూ వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 12,918 గ్రామాల్లోని మూడు కోట్ల 50 లక్షల మంది గ్రామీణ ప్రజలకు ఈ ప్రభుత్వం అన్యాయం చేస్తుందంటూ రాజేంద్రప్రసాద్, లక్ష్మి, ప్రతాప్ రెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని ఓడించాలని అప్పుడే స్థానిక సంస్థలకు నిధులు విధులు వస్తాయని వారు చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను సమర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై వినోద్ రాజు, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు చుక్కా ధనంజయ యాదవ్, తూర్పుగోదావరి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ శాంతకుమారి, రంబాల రమేష్ కుమార్, పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి జల్లి బాలరాజు, నాయకులు ప్రభాత్, నందమూరి రాజా, చిక్కం దొరబాబు, పెద్దిరెడ్డి రాము

# 4న రాజమండ్రిలో వైసీపీ ఎన్నికల శంఖారావం

- సుబ్రహ్మణ్యం మైదానంలో 'రాజమండ్రి సిద్ధం'
- ముఖ్య అతిథులుగా కొడాలి, పేర్ని, వల్లభనేని
- రాజమండ్రి ఎంపీ భరత్ వెల్లడి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**రాజమండ్రి సుబ్రహ్మణ్యం మైదానంలో ఈ నెల 4వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు 'రాజమండ్రి సిద్ధం' పేరుతో ఎన్నికల శంఖారావం పూరించనున్నట్టు రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ మార్గాని భరత్ రామ్ తెలిపారు. శుక్రవారం నగరంలోని వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల ఎంపీ కార్యాలయంలో సిటీ నియోజకవర్గ పరిధిలోని 42 వార్డుల ఇన్చార్జులు, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, రాజమండ్రి నగర పార్టీ అబ్జర్వర్ రావిపాటి రామచంద్రరావు విశిష్ట అతిథులుగా సమావేశానికి హాజరయ్యారు. ముఖ్య అతిథి ఎంపీ భరత్ మాట్లాడుతూ పార్టీ శ్రేణులంతా సమరోత్సాహంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సభకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫైర్ బ్రాండ్స్ మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని, వల్లభనేని వంశీ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని తెలిపారు. రాజమండ్రి నగరాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేశామన్నారు. కరోనా వల్ల రెండున్నర సంవత్సరాలు వృధా అయినా, మిగిలిన రెండున్నర ఏళ్ళలో మనం చేసినంత అభివృద్ధి..రాజమండ్రి అసెంబ్లీ ఏర్పడిన తరువాత ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జగనన్న సర్కార్ లో అమలు చేసినన్ని సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలోనూ అమలు చేయలేదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన ఈ అయిదేళ్ళలో పేదలకు వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్దిదారుల ఖాతాలలో డీబీటీ ద్వారా రూ.3 లక్షల కోట్లు జమ చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంది అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం, ఏ సీఎం పేదల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పరితపించింది లేదన్నారు. టీడీపీ ప్రభుత్వం అయితే వారి ఖజానా నింపుకోవడానికే తప్పిస్తే, ప్రజల కోసం పట్టించుకోలేదు అన్నారు. అసలు టీడీపీకి ప్రజల వద్దకు వచ్చి ఓటు అడిగే హక్కు లేదన్నారు. ఏమి చేశారని ఓటు అడుగుతారని ప్రశ్నించారు. రాజమండ్రి టీడీపీ లోకల్ నేతలలో ఒక కుటుంబం మూడు పదవులు అనుభవించిందని..రాజకీయాలను, అధికారాన్ని అడ్డుపెట్టుకుని డబ్బు సంపాదించడమే వారికి తెలుసన్నారు. ఏమి అభివృద్ధి చేశారని ఓట్లు అడగుతారని ప్రశ్నించారు. ఇవన్నీ ప్రజల ముందుకు తీసుకు వెళ్ళాల్సిన బాధ్యత వైసీపీ నాయకులు, కార్యకర్తలు అందరిపైనా ఉందన్నారు. ఈ నెల 4వ తేదీ 'రాజమండ్రి సిద్ధం' కార్యక్రమం విజయవంతం చేయవలసిన బాధ్యత పార్టీలోని ప్రతీ ఒక్కరిదిగా ఎంపీ భరత్ అన్నారు. సమావేశంలో రాజమండ్రి నగర అధ్యక్షులు అడపా శ్రీహరి, అజ్జారపు వాసు, మహిళా విభాగం అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, మాజీ కార్పొరేటర్ పోలు విజయలక్ష్మి, సంకిల భవానీ ప్రియ, అన్ని వార్డుల ఇన్చార్జులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓఎన్ జి సి పనులతో వేటకు నష్టపోతున్న మత్యకారులను ఆదుకోవాలి

- కాకినాడ ప్రజలకు ఇంటింటికి ఉచితంగా గ్యాస్ ఇవ్వడానకి ,
- ఏపీ కు 50/- హక్కు కోసము ఎమ్మెల్యే ద్వారంపూడి పోరాటం చేయాలి
- త్వరలో కాకినాడలో రాష్ట్ర సదస్సు
- కాకినాడ జిల్లా అభివృద్ధి పోరాట కమిటీ చైర్మన్ ,
- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు




**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

ఇటీవల కాకినాడ సముద్ర తీర ప్రాంతమోలో ఒన్జిసి గ్యాస్ వెలికితీత పనుల సందర్భంగా ఎటిమోగ , తదితర గ్రామాల మత్యకారలకు నష్ట పరిహారం ఇచ్చి వారిని ఆదుకోవాలని కాకినాడ జిల్లా అభివృద్ధి పోరాట కమిటీ చైర్మన్ , సీపీఐ రాష్ట కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ మత్యకారులను ఆదుకోవాలని ఈరోజు కాకినాడ లో ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి గారు అందోళన చేయడం అభినందనీయం అన్నారు . మంగళవారం ఈదే అంశం పై సీపీఐ రౌండ్ టేబుల్ సమావేశము నిర్వహించిందని ఆయన గుర్తు చేశారు. రాజకీయాలు అతితాంగా ఏపీ ప్రజలు ముఖ్యంగా కాకినాడ ప్రజలు గ్యాస్ పై ఉద్యమిస్తే గుజరాత్ తరహాలో ఇక్కడ కూడా అతి తక్కువ ధరకు కాకినాడ ప్రజలకు ఇంటింటింటికి గ్యాస్ సప్లే చేయవచ్చని పెట్రోల్ ధర అందరికి అందుబాటలో వుటందని ఆయన అన్నారు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి గ్యాస్ పైప్ లను బ్లాక్ చేయాలని మధు తెలిపారు దీనిపై హై కోర్ట్ లో కూడా పిల్ వేస్తున్నామని దీనికి కాకినాడ జిల్లా అభివృద్ధి పోరాట కమిటీ ప్రణాళిక వేస్తుందని అన్నారు . సోమవారము జిల్లా కలెక్టర్ ను అఖిలపక్షం కలుస్తుందని మధు అన్నారు మార్చి రెండవ వారం లో దీనిపై కాకినాడ లో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని మధు అన్నారు .

# ఆర్టీసీ బస్సుకు తృటిలో తప్పిన పెను ప్రమాదం



**సీతానగరం/విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం రామచంద్రపురం గ్రామ సమీపంలో ఆర్టీసీ బస్సు ఏటిగట్టునుండి ప్రయాణాకులతో ఏటి గట్టు కుడివైపుకు ముందు రెండు చక్రాలు క్రిందికి దిగాయి.డ్రైవర్ సమయస్ఫూర్తి వలన ప్రమాదం తప్పింది. ఈ సంఘటన జరగగానే ప్రయాణికులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఈ బస్సు రాజమహేంద్రవరం నుండి పురుషోత్తపట్నం వెళు తున్నట్లుగా స్థానికులు తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా ఆర్టీసీ డ్రైవర్లు ఏటిగట్టుపై జాగ్రత్తగా బస్సు నడపాలని ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు. మరియు సీతానగరం మండల కేంద్రం నందు ఉండే ఆర్టీసీ బస్టాండ్ అస్తవ్యస్తంగా ఉన్నా పట్టించుకోకపోవడంపై ప్రజల నుండి ప్రయాణీకుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ నందు మహిళలకు టాయిలెట్స్ సదుపాయం లేక అనేక ఇబ్బందులు పడుతున్నా అటు అధికారులకు ఇటు ప్రభుత్వ నాయకులకు కనీసం చీమకుట్టినట్లు లేదని మండల ప్రజలు వాపోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా బస్టాండ్ నందు మంచినీటి సదుపాయం మరియు టాయిలెట్స్ విషయం ప్రశ్నార్థకంగానే మిగులుతుంది. మండల కేంద్రం ఆర్టీసీ కాంప్లెక్స్ నందు ఉన్న షాపులు మాత్రం బాగానే వేలం వేసుకుంటూ అధికారులు డబ్బులు సంపాదించుకుంటున్నారు.కానీ ప్రయాణికుల ఇబ్బంది గుర్తించ లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని పలువురు కోరుతున్నారు.

## వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ :



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**
అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామంలో సచివాలయం -1 పరిధిలో శుక్రవారం వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో గ్రామ సచివాలయం గృహ సారధి పిండి గణేష్ గ్రామ వాలంటీర్ కడలి ప్రసాద్ కడలి వెంకటేష్ పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. పెన్షన్ లబ్ధిదారులు మాట్లాడుతూ మాకు ఈ ప్రభుత్వం లో పెన్షన్ రేషన్ ఇంటికే వస్తుంది చాలా మంది ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందుతున్నారు అలానే ఈ ప్రభుత్వం లో ప్రతి పేదవాడికి మంచి జరుగుతుందని ఆనందాన్ని వ్యక్తం చేసారు.మళ్ళీ జగన్ అన్న సీఎం కావాలి అని ప్రజలు కోరుతున్నారు.

## కుటుంబ సభ్యులతో వెంకటేశ్వరస్వామి, నూకలమ్మ అమ్మవారిని దర్శించుకున్న సత్యనందరావు



**కొత్త పేట ఆలమూరు మార్చి 1. విశ్వం వాయిస్ న్యూస్**
ఆలమూరు మండలం చింతలూరు గ్రామంలో వేంచేసి ఉన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి అటుపై నూకాలమ్మ అమ్మవారిని కుటుంబ సభ్యులతో కలసి కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం,జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు దర్శించుకున్నారు.

## సందిపూడిలో క్షీణిస్తున్న పొత్తు పార్టీలు కొత్తపేట నియోజకవర్గంలో మరింత బలంగా వైసీపీ



**కొత్త పేట ఆలమూరు మార్చి 1. విశ్వం వాయిస్ న్యూస్**
ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమాభివృద్ధి ప్రభుత్వమే మరలా అధికారంలోకి వచ్చి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తుంది అని ధీమా వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి కష్టం అంటే స్పందించే తీరుకు ఆకర్షితులై ఆలమూరు మండలం సందిపూడి గ్రామం నుండి టీడీపీ మరియు జనసేన పార్టీలను వీడి చింతలూరు ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు మోటుపల్లి వెంకన్న, సందిపూడి వై.యస్.ఆర్.సి.పి. నాయకులు తోరాటి గోవింద్ ల ఆధ్వర్యంలో గ్రామ నాయకులు ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి సమక్షంలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారిని కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# రజకుల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

...దువ్వారపు రామారావు & వనమాడి కొండబాబు





**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**
రజకుల సంక్షేమం, రజకుల భవిష్యత్తుకు ప్రణాళిక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దువ్వారపు రామారావు, కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా బీసీ సెల్ రజక సాధికార కమిటీ కన్వీనర్ ఏవీడి మెంటారావు ఆధ్యాతన కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం రజక భరోసా బాట సమావేశం నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి అనంతరం సమావేశాన్ని కొనసాగించారు. తెలుగుదేశం పార్టీ రజక సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గుర్రపసాల రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర శెట్టిపల్లిజి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడిపూడి సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు, చప్పిడి వెంకటేశ్వరరావు, తాతపూడి రామకృష్ణ, పెరిక కన్వీనర్ వనపర్తి బద్రి, తదితరులు ప్రసంగించారు. రజకులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా దువ్వారపు రామారావు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీ కులాలకు ఆదరణ పథకం ద్వారా కులవృత్తులు చేసుకునే వర్గాల వారికి సామాగ్రి పనిముట్లు, రజకులకు వాషింగ్ మిషన్, ఐరన్ బాక్సులు, సబ్సిడీపై అందించి వారిని ఆదుకోవడంతో పాటు సబ్సిడీ ద్వారా రుణాలు అందించడం జరిగిందని, బీసీ విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ లను నిర్మించి, విదేశీ విద్యను అభ్యసించుటకు విదేశీ విద్య కానుకను అందించి వారి భవిష్యత్తుకు తోడ్పాటు అందించడం జరిగిందని, నేడు జగన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలతో పాటు రజకులు కూడా వెనుకబడిపోవడం జరిగిందని, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో ఆర్థిక ఇబ్బందులతో సతమత మవ్వుతూ దుర్భర జీవనాన్ని సాగిస్తున్నారని పేర్కొన్నారు. మాజీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ బలహీన వర్గాలకు రాజకీయాలలో అధిక ప్రాధాన్యత ఇచ్చి వారికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావు గారిదని, గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో చంద్ర బాబు నాయుడు బీసీ వర్గాలను రాజకీయ రంగంతో పాటు అన్ని రంగాల లోనూ ఎదిగే విధంగా ప్రోత్సహించడం జరిగిందని, నేడు వైసిపి పాలనలో బిసి లపై దాడులు, దౌర్జన్యాలు, విపరీతంగా పెరిగాయని, రజకుల సంక్షేమానికి రజకుల భవిష్యత్తు ప్రణాళికకు తెలుగుదేశం పార్టీ పునాదిని, తెలిపారు. తెలుగుదేశం పార్టీ రజక సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గుర్రపసాల రామకృష్ణ మాట్లాడుతూ రజక కమ్యూనిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ తెలుగుదేశం పార్టీ అని, గత తెలుగుదేశ%శీ% ప్రభుత్వం బీసీ వర్గాలకు అత్యున్నత పదవులు కల్పించి గౌరవించుకోవడం జరిగిందని, నేడు జగన్ రెడ్డి ప్రభుత్వం కార్పొరేషన్ పేరితో పదవుల కలిపించి వారికి కుర్చీలు కార్యాలయాలు కూడా లేకుండా చేసి బీసీ వర్గాలకు అన్యాయం చేస్తున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ముగ్గల్ల బాబురావు, గొలితు సత్యనారాయణ, నరం శ్రీనివాసరావు, అనకాపల్లి గణేష్ రావు, ర్యాలీ రాంబాబు, సీల అప్పలరాజు, చోడవరపు సత్యనారాయణ, వేల్పూరి వెంకటేష్, వాకలపూడి రాజు, సైనవరపు పెద్దబాబు, గంజివరపు సుబ్బారావు, కలిదిండి తాతారావు, పెద్దపూడి చంటిబాబు, కోడూరి సూరిబాబు, వేములపూడి వెంకటరమణ, కలిదిండి సురేష్, మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, కొల్లాబత్తుల అప్పారావు, ఒమ్మి బాలాజీ, పొంగా బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలల్లో ఆరోతర్గతిలోకి ప్రవేశాహ్వానం

**మార్చి 3 నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు**

**ఏప్రిల్ 21న ప్రవేశ పరీక్ష**

**పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వుల జారీ చేసిన**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ బీ**
ఆంధ్రప్రదేశ్ ఆదర్శ (మోడల్) పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ 6వ తరగతిలోనికి ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్ శుక్రవారం ఉతర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని 164 ఆదర్శ పాఠశాలలు (మోడల్ స్కూల్స్) ఉండగా వీటిలో ఆరో తరగతిలోకి ప్రవేశాలకు 3 తేదీ నుండి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని, ఏప్రిల్ 21 న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మండలాల్లో ఉన్న ఆదర్శ పాఠశాలల్లోనే 5 వ తరగతి స్థాయి సిలబసుతో తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల్లోప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఈ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో మాత్రమే బోధిస్తారని, చదువుకోవడానికి ఎలాంటి రుసుము చెల్లించనవసరం లేదని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష కోసం ఓసీ, బీసీ విద్యార్థులు రూ. 150, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ. 75 లను మార్చి 2 నుంచి మార్చి 31 వరకు నెట్ బ్యాంకింగ్, క్రెడిట్, డెబిట్ కార్డులను ఉపయోగించి పరీక్ష రుసుము చెల్లించాలని తెలిపారు. తద్వారా కేటాయించిన సాధారణ సంఖ్య ఆధారంగా ఏదైనా ఇంటర్నెట్ కేంద్రంలో %షషష.ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% లేదా %ష్ట్రజూం://ఖజూఎం.ఖజూఓటంం.ఱఅ% దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. ఆబ్జెక్టివ్ టైపులో ఉన్న ప్రవేశ పరీక్షలో ఓసీ, బీసీ అభ్యర్థులకు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కనీసం 30 మార్కులను సాధించాలని పేర్కొన్నారు. ప్రతిభ ఆధారంగా, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం సీట్లు కేటాయిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆదర్శ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, జిల్లా విద్యాశాఖాధికారిని, మండల విద్యాశాఖాధికారిని సంప్రదించాలని సూచించారు. ఓసీ, బీసీ విద్యార్థులు 01-09-2012 నుండి 31-08-2014 మధ్య, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 01-09-2010 నుండి 31-08-2014 మధ్య జన్మించినవారే ప్రవేశానికి అర్హులని తెలిపారు. సంబంధిత జిల్లాలో ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాల్లో నిరవధికంగా 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలు చదివి, 2023-24 విద్యా సంవత్సరంలో 5 వ తరగతి చదువుతూ పై తరగతికి అర్హత పొంది ఉండాలన్నారు.
దరఖాస్తు చేయడానికి ముందుగా వివరాల కొరకు %www.cse.ap.gov.in% లేదా %https://apms.apcfss.in%/ చూడాలని శుక్రవారం విడుదల చేసిన ఉతర్వుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్ స్పష్టంగా పేర్కొన్నారని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ కె.కృష్ణవేణి శుక్రవారం సాయంత్రం పత్రికా ప్రకటనలో తెలిపారు.

# పెన్షన్లు సకాలంలో పంపిణీ చేయాలి

ఎంపిడిఓ



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**
మండలంలో 23 సచివాలాయల పరిధిలో ఉన్న 9676 పెన్షన్లు కు రూ 29028000 మార్చ్ 1 నుండి పంపిణీ కి విడుదల చేసినందున అందరు పెన్షన్ దారులకు సకాలంలో వారి ఇళ్ళ వద్ద అందచేయాలని వాలంటీర్స్ ను ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ ఆదేశించారు.కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్స్ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.మామిడితోట ప్రాంతంలో శుక్రవారం ఉదయం పింఛన్ల పంపిణీ ను ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ స్వయంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ వాలంటీర్ హేమ పాల్గొన్నారు.

# సేవా గుణం విద్యార్ధి దశ నుంచి అలవర్చుకోవాలి

**- డాక్టర్ అనసూరి పద్మలత - రాజమహేంద్రి మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1ప్రత్యేక సేవలు**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
శుక్రవారం ఉదయం రాజమహేంద్రి మహిళా డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 1ఆధ్వర్యంలో స్థానిక రత్నంపేట స్లమ్ ఏరియాలో ఎన్.ఎస్.ఎస్. ప్రత్యేక సేవా శిబిరం ఏర్పాటు చేసి ఏడు రోజులు వివిధ సేవ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసి డాక్టర్ అనసూరి పద్మలత,కళాశాల చైర్మన్ టి.కె.విశ్వేశ్వరరెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ తేతలి సత్యసౌందర్యలతో కలిసి జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ అనసూరి పద్మలత కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 1 వాలంటీర్లతో మాట్లాడుతూ ముందుగా వాలంటీర్లను అభినందించారు,బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయడం, మలమూత్ర విసర్జన చేయడం మంచిది కాదని అలా చేయడం వల్ల అందులో ఉన్న సూక్ష్మక్రిములు ఆరోగ్యకరమైన వ్యక్తులకు చేరి వారి ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తాయని అందువలన బహిరంగంగా ఉమ్మి వేయడం కానీ, మలమూత్ర విసర్జన చేయడం కానీ చేయకూడదని ఈ విషయాన్ని ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి వాళ్లకి అర్థమయ్యే రీతిలో అవగాహన కలిగించాలని స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగం కావడం ఎంతో ఆనందంగా ఉందని,సేవా గుణం విద్యార్థి దశ నుంచి అలవర్చుకోవాలి అని పద్మలత అన్నారు.టి.కే మాట్లాడుతూ చదువుకునే రోజుల్లో ప్రతి ఒక్క విద్యార్థి ఎన్.ఎస్.ఎస్. లో జాయిన్ అయ్యి సేవాభావంతో మెలిగి సమాజంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాలకు ఏ విధంగా సేవ చెయ్యాలో విద్యార్థి దశ నుంచే నేర్చుకునే సదవకాశం కలుగుతుందని అన్నారు.సత్యసౌందర్య మాట్లాడుతూ ఈ క్యాంపు ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ వారి ఆదేశాలతో ఏడు రోజులు జరుగుతుందని ఒక్కొక్క రోజు ఒక్కొక్క ప్రత్యేక కార్యక్రమం ఉంటుందని ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ఎన్.ఎస్.ఎస్. పి.ఓ. లు తీసుకున్న రత్నంపేట స్లమ్ ఏరియా ఏదైతే ఉందో ఆ ఏరియా ని వాలంటీర్లకు చేతనైనంత వరకు బాగు చేయాలని అసలు ఏరియాలో ఉండేటటువంటి పేదవారికి వ్యక్తిగత పరిశుభ్రత ఏ విధంగా పాటించా లో వారికి వివరించి చెప్పాలని అన్నారు. ఈ ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 1 ప్రత్యేక సేవా శిబిరం కార్యక్రమం లో ఎన్.ఎస్.ఎస్. పి.ఓ. డి.వి.వెంకట రావు ఎన్.ఎస్.ఎస్. క్లర్క్ కే. సుధారాణి 50 మంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# చెడు వ్యసన ,సహవాసాలకు దూరంగా ఉండాలి

**- సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రత్యూష కుమారి**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పుగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రత్యూష కుమారి స్థానిక ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహాన్ని సందర్శించి వసతులను పరిశీలించారు.పర్యవేక్షణ గృహంలో ఉన్న బాలురతో మాట్లాడి వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. మంచిగా చదువుకోవాలని అన్నారు. చెడు పనులు చేయకపోయినా అలాంటి పనులు చేసే వారితో ఉన్నవారికి కూడా పరిణామాలు వర్తిస్తాయని, కాబట్టి చెడు సహవాసాలకు దూరంగా ఉండాలని వివరించారు. ఉచితంగా న్యాయవాదిని పొందడం వారి హక్కు అని తెలిపారు. వసతి గృహములో ఎటువంటి సమస్యలున్నా ఎటువంటి న్యాయ సహాయం కావాలన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలన్నారు.చిల్డ్రన్ జైల్ పర్యవేక్షకులు భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు

# జగనన్న విద్యా దీవెన పొందిన విద్యార్థుల మనోగతం..

<u>చదువుపై ఆసక్తి పెరిగింది</u>

<u>-ఎస్ లలిత, పీ.ఆర్.డిగ్రీ కళాశాల, కాకినాడ</u>



**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**
నేను డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాను. మన రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి క్రమం తప్పకుండా జగనన్న విద్యా దీవెన పథకం కింద ఆర్థిక సహాయం అందించడంతో చదువుపై ఆసక్తి పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహంతో తమ జీవితాశయలకు పునాది వేసుకునేందుకు బాసటగా నిలుస్తాదని భావిస్తున్నాను. విద్యార్థులకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉన్న జగనన్న విద్యా దీవెన పథకాన్ని అందించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి గారికి నా ధన్యవాదాలు.

<u>పేద విద్యార్థుల చదువులకు భరోసా కల్పించారు..</u>

<u>-ఎస్.అభిషేక్, పి.ఆర్.డిగ్రీ కళాశాల</u>



నేను బి.ఎ మొదటి సంవత్సరం చదువుతున్నాను. జగనన్న పేద విద్యార్థులకు చదువులకు ఆటంకం కలగకుండా ఆర్థిక భరోసా కల్పించారు. జగనన్న విద్యా దీవెన పథకం వల్ల నాలాంటి పేద విద్యార్థులం ఎంతగానో మేలు జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి బేధాలు లేకుండా అన్ని వర్గాల వారికి జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకాలను అందిస్తోంది. విద్యారంగంలో ముఖ్యమంత్రి చూపిన చొరవతో పేద విద్యార్థులకు కూడా ఉన్నత చదువులు అందుబాటులోవచ్చాయి.

# విద్యార్థుల విద్యపై ప్రత్యేక దృష్టి

**అమలాపురం పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ**




**అమలాపురం, విశ్వం వాయిస్ కలెక్టరేట్ న్యూస్**
శుక్రవారం ఉదయం జగనన్న విద్యా దీవెన పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృష్ణాజిల్లా పామర్రు లో బహిరంగ సమావేశం నిర్వహించి ప్రసంగించిననంతరం బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ అకౌంట్లోకి జగనన్న విద్యా దీవెన సొమ్ములు జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి లైవ్ లింక్ ద్వారా అమలాపురం పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ, పి గన్నవరం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్, ప్రజా ప్రతినిధులు అధికారులు విద్యార్థులు వీక్షించారు. తదనంతరం డాక్టర్ బి.ఆర్ అం%ూ

# అక్రమ నాటు సారా తయారీ స్థావరాలపై ఆకస్మిక దాడులు



**సీతానగరం/ విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలంలో సీతానగరం ఎస్ఐ తమ సిబ్బందితో కలసి వివిద ప్రాంతాలలోఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ ఆకస్మిక దాడిలో బొబ్బి ల్లంక గ్రామంలో 400 లీటర్ల సారాయి మరియు 5000 లీటర్ల బెల్లపు ఊటను ద్వంసం చేసి సారా కాపుకు ఉపయోగించే గిన్నెలను స్వాదీ నపరచుకొని కేసు నమోదు చేశారు.సీతానగరం మండలం అచ్చియ్యపాలెం గ్రామంలో 70లీటర్ల సారాయి, మరియు 1000 లీటర్ల బెల్లపు వూటను ద్వంసం చేసి సారా తయారీకి ఉపయోగించే గిన్నెలను స్వాధీన పరచుకుని దీనిపై కేసు నమోదు చేశామని ఎస్ ఐ రామకృష్ణ తెలిపారు.బట్టీ నిర్వాహకులు ఎవరనేది దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళులు...




**ఏలేశ్వరం మార్చి 01. విశ్వం వాయిస్ న్యూస్...**

ఏలేశ్వరం:నగర పంచాయతీ పరిధిలో స్థానిక పెద్దవీధిలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మాదిగ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోరాట సమితి సభ్యులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు వారి ప్రాణత్యాగాలకు యావత్ జాతి ఎప్పటికీ మర్చిపోదని వారి ఆశయాన్ని కొనసాగింపుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధించి వారి ఆత్మకు శాంతించేలా భవిష్యత్తు పోరాటాలు ఉంటాయని అంతేకాకుండా సుప్రీంకోర్టులో కూడా ఎస్సీ వర్గీకరణకు అనుకూల వాతావరణం న్యాయం జరుగుతుందనే నమ్మకం యావత్ మాదిగ జాతికి ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అనంతరాపు రాజు,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కె.నాగేశ్వరరావు, మత్రి వీడు మాజీ సర్పంచ్ గండేటి కిషోర్ కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మెర్త తాతారావు, కాకాడ చక్రవర్తి,సిరికోటి వీరబాబు,వేమగిరి ప్రేమానందం తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రైన్ మరమ్మతులు చేపట్టండి మహా ప్రభో..



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్**

అల్లవరం మండలం కోదూరుపాడు దేశకోడీ వంతెన నుండి తాడికోన మీదగా సముద్రం లోకి వెళ్లే డ్రైన్ మూసుకుపోవడం వలన రాబోయే వర్షా కాలం నీరు దిగే మార్గం లేక పంటలు నష్టపోయే అవకాశం ఉంది. ప్రభుత్వ నిధులు మంజూరు అయినా పనులు చేపట్టడం లేదు ఇప్పటికయినా ఉన్నత అధికారులు స్పందించి మూసుకుపోయిన డ్రైన్ ను మరామ్మతులు చేపట్టి రైతులుకు ముంపు నీరు దిగే మార్గం నకు చర్యలు చేపట్టాలని కోదూరుపాడు, తాడికోన, గుడాల, చల్లపల్లి రైతులు కోరుతున్నారు.

# ప్రభుత్వ స్థలం లో ప్రైవేట్ వ్యక్తి బిల్డింగ్ నిర్మాణం :

**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

అల్లవరం మండలం ఎంట్రుకోన గ్రామం లో ప్రభుత్వానికి సంబందించి ట్యాంక్ పోరంబోకు స్థలాన్ని తిక్కిరెడ్డి వీరవెంకటసత్యనారాయణ భూ స్వామి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని బిల్డింగ్ నిర్మాణం చేస్తున్నాడని అమరావతి లో జగనన్నకు చెపుదాం 1902 కి మాజీ సర్పంచ్ తోలేటి నానాజీ ఫిర్యాదు చేసానని చెప్పారు.పంచాయతీ సెక్రటరీ కి కూడా ఫిర్యాదు చేసానని అయన స్పందించలేదని సర్పంచ్ తో పంచాయతీ కార్యదర్శి కుమ్మక్కు అయ్యారని ఆరోపించారు. ఇప్పటికయినా జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, రెవిన్యూ అదికారులు స్పందించి పోరంబోకు స్థలం సర్వే చేసి బిల్డింగ్ అక్రమ నిర్మాణం నిలుపుదల చేయాలని తోలేటి నానాజీ కోరుతున్నారు. ఎంట్రుకోన గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్ ను వివరణ కోరగా 1998లో తిక్కిరెడ్డి వీర వెంకటసత్యనారాయణ కు వానర్షిప్ సర్టిఫికెట్ 3 సెంట్లు కి ఇచ్చారని ఆ సర్టిఫికెట్ ప్రకారం గానే బిల్డింగ్ నిర్మాణం చేస్తున్నామని వివరణ చెప్పారు.ఉన్నత అధికారులు గ్రామం లో వివాదాలు జరగకుండా పంచాయతీ పోరంబోకు స్థలాన్ని సర్వే చేసి ఆ స్థలం ఎవరికీ వర్తిస్తుందో అధికారులు నిర్దారణ చేయాలని గ్రామ ప్రజలకు కోరుతున్నారు.

# సచివాలయం సిబ్బంది చిత్తశుద్ధి తో పని చేయాలి

### ఎంపిపి యిళ్ళ శేషగిరి రావు



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందికి ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఎంపిపి యిళ్ళ శేషగిరి రావు మాట్లాడుతూ రానున్న వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు ను ఆదేశించారు.సచివాలయం సిబ్బంది చిత్త శుద్ధితో పని చేయాలని ఉదయం సాయంత్రం హాజరు వేసి ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ కార్డ్స్ పంపిణీ త్వరగా పూర్తి చేయాలని, పింఛన్లు నూరు శాతం పూర్తి చేయాలని , పాల వెల్లువ పథకం అమలు కు కృషి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఎంపిపి యిళ్ళ శేషగిరి రావు, ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, కార్యదర్శులు రాజ్ మోహన్, శ్రీనివాస్, సత్యనారయణ , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ విజయానికి కృషి చేస్తా

## నేలపూడి స్టాలిన్ బాబు



**అంబాజీపేట ( విశ్వం వాయిస్ న్యూస్ )**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు ప్రజాదారణ పెరిగిందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. ఇటీవల తెలుగుదేశం పార్టీని వీడి వైయస్ఆర్సీపీ లో జాయిన్ అయిన నేలపూడి స్టాలిన్ బాబు స్వగృహంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా స్టాలిన్ బాబు మాట్లాడుతూ వైయస్సార్సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల అనేకమంది ఆకర్షితులై పార్టీలో జాయిన్ అవుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నుంచి ఆహ్వానం అందిన మేరకే వైఎస్ఆర్సిపి పార్టీలో జాయిన్ అయ్యానని అన్నారు.

అర్హత ఉన్న అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. విద్య, అందరికీ వైద్యం, నాడు నేడు, జగనన్న విద్యా దీవెన , ప్రతినెల ఒకటో తారీఖున పింఛన్ల కార్యక్రమాలు వంటి ఎన్నెన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలు అందిస్తున్నారని స్టాలిన్ బాబు అన్నారు. పి గన్నవరం వైయస్ఆర్సీపీ ఇన్చార్జ్ విప్పర్తి వేణుగోపాల్ రావు విజయానికి అన్ని విధాల సహకరిస్తానని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో కేవలం 50% మందికి మాత్రమే అది కూడా తెలుగుదేశం నాయకులు చెప్పిన వాళ్లకు మాత్రమే సంక్షేమ ఫలాలు అందేవని అన్నారు. వైయస్సార్సీపీ రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చి అర్హుల అందరిని గుర్తించి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు.

రాష్ట్రంలో 29 యస్. సి నియోజకవర్గాలు, 6 ఎస్టీ నియోజకవర్గాలు ఉన్నాయని అన్నారు. 2019 ఎలక్షన్స్ లో టీడీపీ ఒక్కసీటు మాత్రమే వచ్చిందని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఆ ఒక్క సీటు కూడా గెలవదని అన్నారు. వచ్చే ఎన్నికలలో 175 సీట్లు గెలవాలని అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మరోసారి విజయ డంక మోగిస్తుందని అన్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని అన్నారు. విజయవాడ నడిబొడ్డులో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టారని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు దాదాపు 90% అన్ని పథకాలు అమలయ్యాయని అన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పిటిసి బూడిద వరలక్ష్మి , వైకాపా మండల అధ్యక్షులు విత్తనాలు శేఖర్ , పిఎసిఎస్ అధ్యక్షులు దొమ్మేటి సత్య మోహన్ , యం యం శెట్టి, మైలే ఆనందరావు , పేరి శ్రీనివాసరావు , పులిదిండి ఏడుకొండలు, వాసర్ల మరిడియ, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# రెండు చుక్కలు వెయ్యి.... పోలియోను తరిమెయ్యి... !

**<u>3 న పల్స్ పోలియో చుక్కలు ప్రారంభం</u>**
**<u>ఐదేళ్ళ చిన్నారులకు మందు పంపిణీ</u>**
**<u>తొలి రోజు పల్స్ పోలియో కేంద్రాల్లోనే...</u>**
**<u>మిగిలిన 2 రోజుల్లో ఇంటింటికీ వెళ్లి వేస్తారు</u>**
**<u>రైల్వే, బస్టాండుల్లోనూ కేంద్రాలు ఏర్పాటు</u>**
**<u>అంగన్వాడీ సిబ్బందికీ చుక్కల విధులు</u>**
**<u>పల్స్ పోలియోకు సర్వం సిద్ధం</u>**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ బీ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం 3 వతేదీన పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. అందులో భాగంగానే కాకినాడ జిల్లాలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే జిల్లాకు పోలియో వ్యాధి నివారణా పల్స్ పోలియో చుక్కల మందుల బుడ్లు వచ్చి చేరాయి. మొదటి రోజైన మూడో తేదీన రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, జన సంచార ప్రాంతాల్లో, ప్రభుత్వ ఆసుపత్రులతోబాటు గ్రామాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అన్ని పల్స్ పోలియో చుక్కల కేంద్రాల్లోనూ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ 5 ఏళ్ళలోపు బాల బాలికలు అందరికీ పల్స్ పోలియో చుక్కల మందును వేస్తారు. అలా పల్స్ పోలియో కేంద్రాల్లో చుక్కల మందు వేయడానికి వీలుకాని పిల్లలకు 4, 5 తేదీల్లో నేరుగా వారి ఇండ్లకు వెళ్ళి చుక్కల మందులను వేస్తారు. ఎక్కడి ప్రయాణీకులకు అక్కడి ప్రాంతాల ప్రయాణ మార్గాల్లో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో చుక్కల మందును వేసి నూరు శాతం పూర్తి చేస్తారు. పుట్టుకతో చిన్నారులకు అంగ వైకల్యం రాకుండా ఉండేలా నిండు జీవితానికి రెండు పల్స్ పోలియో చుక్కలను వేయించు కోవాలని క్షేత్ర స్థాయిలో ప్రచారం చేసారు. వంద శాతం విజయం లక్ష్యంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. తొలి రోజే 93% పూర్తైతే లక్ష్యాన్ని చేరినట్టే భావిస్తున్నారు.



కాకినాడ జిల్లాలోని ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని శంఖవరం, పెదమల్లాపురం ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణలో 15 ఉప ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో 14 పంచాయితీలు, 16 సచివాలయాలు, 32 గ్రామాలు ఉన్నాయి. 44 మంది ఆశ కార్యకర్తలు ఉన్నారు. ఒక్క శంఖవరం ఆస్పత్రి పరిధిలో 9 సచివాలయాల్లోని 18 గ్రామాల పరిధిలో 9,857 ఇళ్ళు, 5,2870 మంది జనాభా ఉండగా, వీరిలో 3,526 మంది 5 ఏళ్ళలోపు చిన్నారులు ఉన్నారు. వీరికి చుక్కల మందును వేసేందుకు 18 గ్రామాలను నాలుగు రూట్లుగా విభజించి, 29 పల్స్ పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసారు. 45 వేక్సినేషన్ క్యారియర్లను, 83 మంది క్షేత్ర స్థాయి సిబ్బందిని కేటాయించారు. నాలుగు రూట్లలోని సిబ్బంది పనితీరు మెరుగుకు, పరిశీలించేందుకు నలుగురు పర్యవేక్షక అధికార్లను నియమించారు. పల్స్ పోలియో చుక్కల కేంద్రాలకు రాని చిన్నారులను 4, 5 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి గుర్తించి వారికి చుక్కల మందును వేసేందుకు 58 మంది క్షేత్ర స్థాయి సిబ్బందిని, 1 వాహన బృందాన్ని ఏర్పాటు చేసామని శంఖవరం ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ద్వితీయ వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ రాజీవ్ కుమార్ "విశ్వం వాయిస్" తెలుగు జాతీయ దినపత్రిక విలేకరి జక్కల నాగసత్యనారాయణకు శుక్రవారం తెలిపారు. అలాగే పెదమల్లాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 7 సచివాలయాల పరిధిలో 14 గ్రామాలు ఉన్నాయి. రౌతులపూడి మండలంలోని రాఘవపట్నం, సంత పైడిపాల, గుమ్మరేగుల గ్రామాలను కూడా ఈ ఆస్పత్రి పరిధిలోకే కేటాయించారు. ఈ గ్రామాలను 3 రూట్లుగా విభజించి, ముగ్గురు పర్యవేక్షణ అధికారులను నియమించి మొత్తం మీద 37 పల్స్ పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసి మొత్తం 34 వేక్సిన్ క్యారియర్లను సిద్ధం చేస్తున్నారు. 14 మంది ఆశ కార్యకర్తలను కలుపుకుని మొత్తం 25 మంది క్షేత్ర స్థాయి సిబ్బందిని ఈ విధులకు కేటాయించారు. పెదమల్లాపుం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ద్వితీయ వైద్యురాలు ఏలూరి సౌమ్యశ్రీ వివాహం నిమిత్తం సెలవులో ఉండగా ఆస్పత్రి ప్రధాన వైద్యులు సందీప్ నేతృత్వంలో పల్స్ పోలియో చుక్కల కేంద్రాల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సౌమ్యశ్రీ "విశ్వం వాయిస్" తెలుగు జాతీయ దినపత్రిక విలేకరి జక్కల నాగ సత్యనారాయణకు శుక్రవారం సాయంత్రం తెలిపారు.

# చదువుతో ఉన్నతంగా ఎదిగితేనే అందరికీ సంతోషం

## కాకినాడ జిల్లా ఎస్పీ. సతీష్ కుమార్

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

యువత ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే వారిలోనూ, వారి తల్లిదండ్రులు, మిగతా అందరి ముఖాల్లోనూ కూడా ఆనందం వెల్లివిరుస్తుందని కాకినాడ జిల్లా ఎస్పీ. సతీష్ కుమార్ పేర్కొన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన శంఖవరంలోని అంబేద్కర్ నగరులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక భవనానికి సుమారు రూ. 1,00,000 విలువచేసే ఉన్నత విద్యాభ్యాసన పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను ఆయన తన వంతు విరాళంగా గురువారం రాత్రి అందజేశారు. ఐఏఎస్, ఐపీఎస్ తదితర పోటీ పరీక్షలకు సిద్దమయ్యే పరీక్షార్ధులు ఈ పుస్తకాలను చదువుకుని ప్రయోజనం పొందాలని ఆయన యువతకు సూచించారు. చిన్న పిల్లలకు పంచి పెట్టడానికి తన వెంట ఓ కేక్ ను, ఫైవ్ స్టార్ చాక్లెట్లను తెచ్చారు. అదే సమయంలో అక్కడ ఉన్న కొంత మంది చిన్నారుల్లో ఓ పాప పుట్టిన రోజు కావడంతో ఆ పాప పేరున కేక్ కోసి ఆమెకు జన్మదిన వేడుకలను జరిపారు. అనంతరం సామాజిక భవనం ఆరు బయట ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఓ ప్రత్యేక సమావేశంలో యువతను, వారి తల్లిదండ్రులనూ ఉద్దేశించి ఎస్పీ ప్రసంగించారు. మంచిగా చదువుకువి, ఉన్నతమైన స్థాయికి ఎదిగి నప్పుడు మాత్రమే మీ తల్లిదండ్రుల ముఖాల్లో సంతోషం కనబడుతుందని సతీష్ కుమార్ అన్నారు. నేను నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ఒక రైతు బిడ్డను. ఉన్నత చదువుతో ఈ స్థాయికి చేరుకుని, నా తల్లి దండ్రులకు, మా ప్రాంతానికి మంచి పేరు తెచ్చానని అన్నారు. ఇలాగే ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్ళినప్పుడు అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, అలా ంటి కార్యక్రమాల వల్ల జీవితంలో చాలా కోల్పో తారని, చదువుకున్న వారైతె ఉద అవకాశాలను కోల్పోతారని తెలి పారు. జీవితంలో ఒక్కసారి పోలీస్ కేసు నమోదు అయితే జీవితంలో చాలా ఇబ్బందులను ఎదు ర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఉన్నత స్థాయికి ఎదగాలంటే పోటీ పరీక్షల కోసం రోజుకి 10 గంటల సమయ మైనా కేటాయించి చదివినప్పుడే మంచి ఉద్యోగం సాధిస్తారని ఆయన అన్నారు. తాను ఇచ్చిన పుస్తకాలను బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకుని, ఏదో ఒక సమయంలోనో, ఓ సందర్భంలోనో మీరు నన్ను కలిసినప్పుడు ... సార్ మీరు ఇచ్చిన పుస్తకాల వల్ల ప్రయోజ కుడను అయ్యాయనని, మంచి ఉద్యోగం సంపాదించానని చెప్తే నేను చాలా సంతోషిస్తా అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, మీరంతా బాగా చదువుకుని పైకెదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డి.ఎస్.పి. లలిత కుమారి, ప్రత్తిపాడు సిఐ శేఖర్ బాబు, అన్నవరం ఎస్ఐ. కిషోర్ కుమార్, పోలీస్ సిబ్బంది గ్రామ పెద్దలు బందిలి వీరబ్బాయి, శంఖవరం ప్రాధమిక సహకార సంఘం సభ్యులు గుద్దాటి నాగేశ్వరరావు, పులి సుధాకర్, విలేకరులు బోట్ల లోవరాజు, పులి రాధాకృష్ణ, గునపర్తి అపురూప్, యువత భారీ స్థాయిలో పాల్గొన్నారు.





# మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసిన స్టాలిన్



**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్**

ఇటీవల వైసీపీ లో చేరిన ఎన్ స్టాలిన్ బాబు మంత్రి విశ్వరూప్ ను శుక్రవారం ఆయన స్వగృహం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమం లో చెల్లుబోయిన శ్రీనివాస్, పేరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పేదోడి సొంతఇంటి కల నెరవేర్చింది జగనన్నే - జక్కంపూడి

**- కానవరంలో అట్టహాసంగా జగనన్న ఇల్లు ప్రారంభోత్సవం**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల సొంత ఇంటి కల నెరవేర్చి వారి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించడం ఒక్క జగన్మోహన్ రెడ్డికి సాధ్యమైందని వైఎస్ఆర్సిపి జిల్లాఅధ్యక్షులు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. శుక్రవారం రాజానగరం మండలం కానవరం గ్రామంలో జగనన్న లేఔట్ లో దాసుపల్లి శ్రీను నూతనంగా నిర్మించిన ఇంటిని శాసనసభ్యులు జక్కంపూడి రాజా చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చి, వ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు సుమారు 31 లక్షల అక్కాచెల్లెళ్లకు జగనన్న లేఔట్ నందు ఆధునిక సౌకర్యాలు కల్పించి ఇంటి స్థలంతో పాటు గృహ నిర్మాణానికి 1.80 లక్షల రూపాయలు హార్దిక సాయం అందించిన ఘనత జగన్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 20వేల మంది లబ్ధిదారులకు ఇంటి స్థలంతో పాటు గృహ నిర్మాణానికి చేయూతనందిస్తున్నామన్నారు. కానవరం గ్రామంలోనే సుమారు 290 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలం అందించామని, ఇల్లు నిర్మించుకునే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో మిగిలిన లబ్ధిదారులు కూడా త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తిచేసి,ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కోడి వీర రాఘవరావు,రామకృష్ణ, భాస్కరరావు, వెంకటేశ్వరరావు, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# బాలయోగి ఘాట్ నందు ఈనెల 3 న ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పటు

**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్**




అమలాపురం లోని మాజీ లోక్ సభ స్పీకర్ స్వర్గీయ జీఎంసీ బాలయోగి 22 వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ అమలాపురం పార్లమెంట్ ఇంచార్జ్ గంటి హరీష్ బాలయోగి ఆధ్వర్యంలో, బాలయోగి ఘాట్ నందు మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది కావున అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరుచున్నాం

వైద్య శిభిరంలో చేయబడే పరీక్షలు

**క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు**

1 స్త్రీలకు గర్భాశయ పరీక్ష (పాప్స్మియర్ టెస్ట్ )
2. స్త్రీలకు రొమ్ము పరీక్ష ( మామోగ్రఫీ )
3. స్త్రీ, పురుషులకు ఉదర పరీక్ష (అబడామిన్ స్కానింగ్ )
4. స్త్రీ పురుషులకు ఊపిరితిత్తుల ఎక్స్రే పరీక్ష
5. కంటి పరీక్షలు
6. పళ్ళ పరీక్షలు
7. చెవి ముక్కు గొంతు పరీక్షలు
8. ఈసీజీ
9. ఎకో
10. ఇతర ఆరోగ్య సమస్యలు
11. పదివేల రూపాయలు విలువ చేసే వైద్య పరీక్షలు ఉచితంగా చేయబడును

# మాతృశక్తి దుర్గావాహిని సంఘాలకు కమిటీలు ఏర్పాటు..




**ఏలేశ్వరం మార్చి %శీ%1 .విశ్వ వాయిస్ న్యూస్...**

ఏలేశ్వరం:స్థానిక శ్రీ సత్యదేవ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం విశ్వహిందూ పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు ఏడివి ప్రసాద్, కటకం కిరీటి ఆధ్వర్యంలో విహెచ్పి అనుబంధ సంస్థలైనటువంటి మాతృశక్తి, దుర్గావాణి సంఘాలకు కమిటీలను ఏర్పాటుచేసి కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మాతృశక్తి సంఘం గౌరవ అధ్యక్షురాలుగా వి.సూర్యకుమారి,అధ్యక్షురాలిగా చిట్టంశెట్టి నాగ మల్లేశ్వరి, కార్యదర్శిగా వాగు కళ్యాణి, ఉపాధ్యక్షులుగా జి గిరిజ,కె రమాదేవి తదితరు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతేకాకుండా దుర్గావాణి సంఘం గౌరవ అధ్యక్షురాలిగా గొల్లపూడి మహాలక్ష్మి,అధ్యక్షురాలుగా మండ సూర్యకుమారి, ప్రధాన కార్యదర్శిగా నెతి కామాక్షి, ఉపాధ్యక్షులుగా సొల్లేటి లక్ష్మి, ఆర్.వరలక్ష్మి తదితర సంఘ సభ్యులు ఎన్నుకోబడ్డారు. ఈ సంఘాలకు విశ్వహిందూ పరిషత్ తరపున సభ్యులందరూ అభినందనలు తెలియజేశారు.

## విద్యార్థులు స్కూల్ కి వెళ్లాలంటేనే భయమేస్తుంది మా స్కూల్ నికొంచెం పట్టించుకోండి ప్లీజ్



**కొత్త పేట ఆలమూరు మార్చి 1. విశ్వం వాయిస్ న్యూస్.**
ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్లాస్ రూమ్స్ వెనుక బాగానా పిచ్చి మొక్కలతో, రుప్పలతో, చెత్తాచెదారాలతో నిండిపోయింది. రోజులు గడుస్తున్నాయి కానీ పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. పాములు జెర్రెలు వస్తున్నాయని విద్యార్థులు విద్యార్థినిలు, ఉపాధ్యాయులు భయాందోళనలకు గురవుతున్నారు. దోమకాటుకి గురై మలేరియా, డెంగ్యూ విష జ్వరాలు వాపిస్తున్నాయని వాపోతున్నారు. విద్యార్థులు స్కూల్ కి వెళ్లాలంటేనే భయమేస్తుందని అంటున్నారు. ఇదిలాఉండగా గ్రామంలో అధికారులు కానీ నాయకులు కానీ పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి స్కూలు చుట్టుప్రక్కల చెత్తను, రుప్పలను తొలగించాలని విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## దాతల సహకారంతో ఆలయ 50 వేల రూపాయల విలువ గల రేకు షెడ్

### ఆలయానికి అధునాతన రంగులను వేయించి అభివృద్ధి





**కొత్త పేట ఆత్రేయపురం మార్చి 1. విశ్వం వాయిస్ న్యూస్**
(ర్యాలి) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని శివకేశవ ఆలయాల మధ్య స్థానిక మ్యాజిక్ హౌస్ వద్ద నూతనంగా నిర్మించిన కాశీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత విశ్వేశ్వర పుత్ర శక్తి గణపతి ఆలయం ను దాతల సహకారంతో అభివృద్ధి చేయనున్నట్లు ఆలయ స్థలదాత మరియు ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ చింతా సూర్యచంద్రరావు తెలిపారు. బెంగళూరుకు చెందిన అన్నపూర్ణ శేఖర్, హైదరాబాదుకు చెందిన శక్తి గ్రూప్ అధినేత డివి మనోహర్ అబూదబీకి చెందిన రవిశేఖర్ సహకారంతో సుమారు 50 వేల రూపాయల విలువ గల రేకు షెడ్,ఆలయానికి అధునాతన రంగులను వేయించడం జరిగినదని ఆయన తెలిపారు. ప్రతి శనివారం ర్యాలి సందర్శకులు ఎక్కువగా వస్తున్న దృష్ట్యా ఉదయం 6 నుండి 8 గంటల వరకు ఉచిత అల్పాహార సేవ,ప్రత్యేకించి శివరాత్రి రోజున భక్తులకు ఉచిత అల్పాహార సేవతో పాటు వేసవి తాపానికి తట్టుకోవడానికి జ్యూసులు ఏర్పాటు చేయడం జరిగింది అని ఆయన తెలిపారు.

## నూతన విధానాలు అవలంబించి అధికదిగుబడులు సాధించాలి - మాధవరావు.

### - ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రైతులు వ్యవసాయ రంగంలో నూతన విధానాలు అవలంబించి అవసరమైన మేరకే ఎరువులు వినియోగించి నాణ్యమైన పంటలతో పాటు అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి మాధవరావు అన్నారు. శుక్రవారం శ్రీరంగపట్నం గ్రామంలో వ్యవసాయశాఖ ఏడిఏ మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై ఇస్తున్న పచ్చిరొట్ట ఎరువులను ఉపయోగించినట్లయితే నేల సారవంతంగా తయారవుతుందని తద్వారా ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గి నాణ్యమైన పంట రైతుచేతికి అందుతుందన్నారు. రైతులకు ప్రభుత్వం పొలంబడి ద్వారా అధునాతన సాంకేతిక వ్యవసాయ విధానంపై అవగాహన కల్పిస్తుందని ఆ విధానం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి ఎలా సాధించాలో రైతులకు అవగాహన కల్పించారు. నీటి యాజమాన్యం, ఎరువుల వాడకం, పురుగుమందుల పిచికారిపై అవగాహన వంటి అంశాలను తెలియజేస్తూ, రైతుల అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారిణి గౌరీదేవి, ఆత్మ జయశ్రీ, దాడి రాంబాబు, గ్రామీణ వ్యవసాయశాఖ అసిస్టెంట్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ నక్కా అరుణ కుమారి

**విశ్వం వాయిస్-అమలాపురం రూరల్**



అమలాపురం రూరల్ మండలం కామనగరువు గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ నక్కా అరుణ కుమారి చంద్రశేఖర్ అధ్యక్షతన జిజిఎంపి నిధులతో విక్టోరియా పేట నందు ఐదు లక్షలతో సిసి రోడ్డు, ముక్తిదాము వద్ద పది లక్షలతో సిసి డ్రైన్, రవణం పుంత వద్ద ఐదు లక్షలతో సిసి రోడ్డు మరో ఐదు లక్షలతో పైపులైను మరియు పసిడి చెరువు వద్ద సిసి డ్రైన్ నిర్మాణమునకు శంకుస్థాపన చేయడమైనది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తమ లక్ష్యంఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి బాబు, జెడ్పిటిసి సభ్యులు శ్రీ పందిరి హరి రామ గోపాల్ , ఎంపీటీసీ మెండు గంగాభవాని, ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, వార్డు సభ్యులు చోల్లంగి దేవి, జొన్నాడ పల్లాలమ్మ, గుత్తుల నాగేంద్ర, దేవరపల్లి భవానీ, మరియువైసీపీ నాయకులు, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్యా స్కూల్లో వైజ్ఞానిక ప్రదర్శనలు



**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్**
విద్యార్థులకు ఉన్నత శిఖరాలకు అందించేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు -ప్రిన్సిపల్ రామ ప్రసాద్
ఆదిత్యాలో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులకు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను అందించేందుకే ఆదిత్య విద్యా సంస్థ ఎనలేని కృషి చేస్తుందని అమలాపురం కామనగరువు ఆదిత్య స్కూల్ ప్రిన్సిపల్ రాంప్రసాద్ చెప్పారు శుక్రవారం ఆదిత్య లో అకడమిక్ ఫైర్ అవిన్యా 2024 ది కల్చరల్ ఎక్స్పో ప్రిన్సిపాల్ రామ ప్రసాద్ అధ్యక్షతన అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యార్థి విజ్ఞాన్ మంథన్ స్టేట్ కోఆర్డినేటర్ పి .వి .ఎల్. ఎన్ . శ్రీరామ్ మరియు సీనియర్ ఫిజిక్స్ ఫాకల్టీ జడ్పీ హై స్కూల్ గొల్లవిల్లి ఏ .వి రామకృష్ణ లు విచ్చేసారు. తొలుత ముఖ్య అతిథులు చేతులమీదుగా జ్యోతిప్రజ్వలన కార్యక్రమం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ రామప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ డే యొక్క విశిష్టతను మరియు అకడమిక్ ఫెయిర్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యఅతిదులు శ్రీరామ్ విద్యార్థిని ,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన వలన కలిగే ఉపయోగాలను తెలియ జేస్తూ ప్రశ్నించడమే సైన్స్ యొక్క ఆవిర్భా వానికి కారణమని సైన్స్ ను ఎంత అర్థం చేసుకున్నప్పటికీ ఇంకా తెలుసుకోవాల్సింది చాలా ఉంటుందనీ అన్నారు మరియొక్క విశిష్ట అతిధి రామకృష్ణ పిల్లలకు జాతీయ సైన్స్ దినోత్సవం ఆవిర్భావం మరియు సర్ సి వీ రామన్ రూపొందించిన రామన్ ఎఫెక్ట్ యొక్క ఉపయోగాలను విద్యార్థులకు విశదీకరించారు. తరువాత విశిష్ట అతిధుల చేతులమీదుగా అకాడమిక్ ఫెయిర్ అవిన్యా 2024 ప్రారంభించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శన లో మొత్తం 224 ప్రాజెక్ట్స్ విద్యార్థులు ప్రదర్శనకు ఉంచారు. ఈ కార్యక్రమం లో పాల్గొంటున్న విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ ఎన్ .శేషారెడ్డి , డైరెక్టర్ ఎన్ .శృతి రెడ్డి , కాలేజీ ప్రిన్సిపాల్ చలపతి రావు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

# దళిత విద్యార్థి సుమేష్ మరణానికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలి



**విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం టౌన్**
ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో సిలై బార గ్రామం లోని రాంపూర్ లోని ఒక పార్కు వద్ద అంబేద్కర్ బొమ్మను పెడుతున్న సందర్భంలో ఘర్షణ జరిగింది. ఈ సందర్భంలో 10వ తరగతి పరీక్ష రాసి ఇంటికి వెళుతున్న దళిత విద్యార్థి అయిన సుమేష్ (17) విద్యార్థిని పోలీసులు కాల్చి చంపారు. మృతి చెందిన సుమేష్ సంబంధించిన సాక్షాలను తారుమారు చేసేందుకు సుమేష్ మృతదేహాన్ని పూడ్చి పెట్టారు. ఈ విషయం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి నిరసిస్తూ ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కానసీమ జిల్లా కలెక్టర్ కి దోషులపై కఠిన చర్యలు తీసుకుని చట్టపరంగా శిక్షించాలని సుమేష్ కుటుంబానికి న్యాయం చేయాలని అలాగే ఉత్తర ప్రదేశ్ లో ఉన్న దళిత బడుగు కుటుంబాలకు రక్షణ కల్పించాలని అందుకు వెంటనే రాష్ట్రపతి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరపున జాతీయ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ ఆదేశాల ప్రకారం ఈరోజు నిరసన తెలియజేసి కలెక్టర్ వారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ వడ్డీ నాగేశ్వరరావు, అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి, పిసిసి జనరల్ సెక్రెటరీ మాచవరపు శివన్నారాయణ, అయితాబత్తుల సుభాషిని, జిల్లా బీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ కుడిపూడి శ్రీను, ధోనిపాటి విజయలక్ష్మి, రాయుడు గంగాభవాని, రాయుడు వెంకటరమణ, నెల్లి వెంకటరమణ, సాధనాల రాజాజీ, గోడి భాస్కరరావు, కాశి అచ్యుత రామయ్య, సాధనాల శ్రీను, దివి వెంకన్న బాబు, జి. సింహాచలం, సాధన శ్రీను, మేకల రామచంద్రరావు, మెండి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపిన జగన్

## - 24వ వార్డులో పర్యటించిన ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఇదే మాదిరిగా కొనసాగాలన్నా, పేదల జీవితాల్లో వెలుగులు నింపాలన్నా మళ్ళా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డే రావాలని రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ మార్గాని భరత్ రామ్ అన్నారు. శుక్రవారం ఉదయం నగరంలోని 24వ వార్డు నల్లమందు సందు బ్రహ్మం గారి ఆలయం నుండి ప్రారంభమైన వార్డు పర్యటనలో ఆయన పాల్గొన్నారు. నగరంలో ఇంత అభివృద్ధి జరిగిందంటే దానికి జగనన్న సహకారం, ప్రోత్సాహమే కారణం అన్నారు. సీఎం జగనన్న రాజమండ్రి అంటే ప్రత్యేక అభిమానమని, సీఎంఆర్ఎఫ్ నిధులు ఎంతోమందికి ఇచ్చి వారి జీవితాలలో వెలుగులు నింపారని చెప్పారు. కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్యానికి సామాన్యుడు ఖర్చుకు భయపడకుండా సీఎం జగన్ ను కోరగానే సీఎంఆర్ఎఫ్ మంజూరు చేశారని చెప్పారు. గత టీడీపీలో లక్షలాది రూపాయలు మంజూరు చేసిన ఘటనలు లేవన్నారు. సీఎంఆర్ఎఫ్ అంటే చాలామందికి తెలిసేదే కాదని, టీడీపీ నాయకులు, కార్యకర్తల తాలూకు వారికే మంజూరు చేయించుకునే వారని తెలిపారు. ఇప్పుడలా కాదు..పార్టీ రహితంగా ఎవరు దరఖాస్తు చేసుకున్నా 'ఆరోగ్యశ్రీ'లో లేని వైద్యానికి అయ్యే ఖర్చు మంజూరు చేసి ఒక అన్నలా, ఆపద్బాంధవునిలా జగనన్న ఆదుకుంటున్నారని ఎంపీ భరత్ తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి జోడు గుర్రాల్లా రాష్ట్రంలో పరుగులు పెట్టిస్తున్న ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందని ఎంపీ అన్నారు. రాజమండ్రి నగరంలో తాను ఎంపీ అయిన తరువాత ఏ విధంగా అభివృద్ధి చేశానో నేను చెప్పక్కర్లేదని, ఎవరిని అడిగినా చెబుతారు అన్నారు. గత 2015 పుష్కరాలకు టీడీపీ ప్రభుత్వం రూ.2 వేల కోట్లు అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తే నగరంలో ఎక్కడా అభివృద్ధి జాడే లేదన్నారు. నేను కేవలం రూ.400 కోట్లతో అదీ రెండే రెండు సంవత్సరాలలో ఇంత అభివృద్ధి చేసి చూపానన్నారు. ఎంపీగా ఉంటూ నగరాన్ని ఇంత శోభాయమానంగా తీర్చిదిద్దానని..అదే ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి ప్రపంచ పటంలో 'విశ్వ నగరం' గా రాజమండ్రిని చూపిస్తాను అన్నారు. అభివృద్ధికి బ్రేక్ లు పడాలన్నా, ముందుకు సాగాలన్నా అంతా మీ చేతుల్లోనే ఉందన్నారు. సామాన్యుడి ఆయుధం ఓటు అని, దానిని సద్వినియోగం చేసుకుంటే రాజమండ్రి నగర రూపురేఖలే మారిపోతాయన్నారు. అభివృద్ధి కావాలో..సంక్షోభం కావాలో మీరే నిర్ణయించుకోండని ఎంపీ భరత్ అన్నారు. చేసిన అభివృద్ధిని చూసి అభినందించడం కాదని, నిండు మనసుతో ఆశీర్వదించి రేపు జరగబోయే ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిపించి నాపై మీకున్న అభిమానాన్ని చాటుకోవాలని కోరారు. బెస్తా వీధిలో మహిళలు ఎంపీ భరత్ కు హారతులిచ్చి నీరాజనాలు పలికారు. పూలజల్లు కురిపిస్తూ స్వాగతం పలికారు. తొలుత వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని అక్కడ నుంచి వార్డు పర్యటనకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు ఇన్చార్జి అరవా సురేష్ కుమార్, మాజీ కార్పోరేటర్ బెజవాడ రాజ్ కుమార్, యజ్జవరపు శ్రీనివాస్, పిల్లి పరలోకం, మద్దు సతీష్, కాటకం చిన్న, ఇమ్రాన్ అక్రమ్, మజ్జి జోగారావు, కొండేటి సుధ, బర్ల కృష్ణ, మురళీకృష్ణ, నరేష్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం నియోజకవర్గం సర్పంచ్ల సమావేశం

### ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు బోస్



**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్** కాజులూరు మండలంలో గ్రామ సర్పంచ్ లు మూడు సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా నేడు నియోజకవర్గం ఇన్ ఛార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ అధ్యక్షులుగా సర్పంచ్ లకు,సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో రామచంద్రపురం నియోజకవర్గం ఇన్ ఛార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ అధ్యక్షులు మాట్లాడుతూ జగన్ ఈనాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రజలకు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ, రాబోయే ఎన్నికల్లో మరల జగన్ గారిని ముఖ్యమంత్రి గా చేసుకోవాలని దానికి మనమంతా కలిసి, పొత్తుల రాజకీయాలను తిప్పి కొట్టాలని దానికి కావలసిన ఆయుధం మనచేతుల్లోనే ఉందని మన గ్రామాల్లో ఇంకా జగన్ పథకాలు అందని వారికి కులం మతం పార్టీ చూడకుండా ఇస్తున్న సంగతి తెలిసిందే. కాబట్టి సమయం తక్కువ వుంది మన చేయవలసింది చాలా వుంది కాబట్టి గ్రామంలో నాయకులు కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్ లు, గృహసారదులు,ప్రతి ఇంటికి వెళ్లి చైతన్యం చేయాలనీ వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ లు,జడ్పీటీసీ, ఎంపీపీ,ఎంపీటీసీ లు, సొసైటి అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం విందు ఏర్పాటు చేసారు. విందులో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్.

## అనాధ పేద పిల్లలకు అండగా నిలుస్తున్న బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ

### సి.హెచ్ ప్రదీప్ కుమార్, హెల్పర్ జోన్ సహకారంతో ఆర్థిక సహాయం ప్రతి నెలలో భాగంగా పౌష్టికాహార పంపిణీ



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ.ఆర్.టి విభాగంలో మరియు కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ హెచ్.ఐ.వి పాజిటివ్ పిల్లల కొరకు ప్రతి నెల నిర్వహిస్తున్న పౌష్టికాహార పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈనెల ఏర్పాటు చేసిన కార్యక్రమాని ఉద్దేశించి సంస్థ కార్యదర్శి తాతపూడి జయశ్రీ మాట్లాడుతూ బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఈనెల రాజమహేంద్రవరం ఏఆర్టి విభాగంలో అనాధ పేద పిల్లల పౌష్టికాహార పంపిణీ కార్యక్రమానికి హెల్పర్ జోన్ సంస్థ వారు మరియు కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అనాధ పేద పిల్లల పౌష్టికాహార పంపిణీ కార్యక్రమానికి ప్రధాన దాత సి.హెచ్ ప్రదీప్ కుమార్ మరియు హెల్పర్ జోన్ వారి ఆర్థిక సహాయం చేశారని ఆమె పేర్కొన్నారు. మరింత మంది దాతలు వీరిని స్ఫూర్తిగా చేసుకుని ఈ కార్యక్రమానికి విరాళాలు అందించాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఆనంద్, వై.ఆర్.జి చైల్డ్ కేర్ ఫెసిలిటేటర్స్ భారతి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## కొత్తపేట నియోజకవర్గంలో కూడా మహిళలే మార్పు తీసుకొస్తారు

### కొత్తపేట మండల మహిళా సమావేశంలో పాల్గొన్న సత్యానందరావు





**కొత్త పేట మార్చి 1. విశ్వం వాయిస్ న్యూస్.**
కొత్తపేట గ్రామంలో బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో జరిగిన మండలస్థాయి మహిళా సమావేశంలో కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్పు అనేది మహిళలతోనే సాధ్యమని కొత్తపేట నియోజకవర్గంలో కూడా మహిళలే మార్పు తీసుకొస్తారని అన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంది తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో డ్వాక్రా వంటి పథకాలతోనే అని గుర్తుచేశారు. మహాశక్తి పథకాలతో మహిళలను మరింతగా ఆర్థిక పురోగతి చెందేలా రాబోయే తెలుగుదేశం,జనసేన ప్రభుత్వం చూసుకుంటుందని భరోసా ఇచ్చారు. మహిళలంతా ప్రతి ఇంటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరించి, తెలుగుదేశం జనసేన ప్రభుత్వం రావాల్సిన ఆవశ్యకతను అందరికీ వివరించాలని సత్యానందరావు కోరారు.
ఈ కార్యక్రమంలో సత్తిరాజు ఉషారాణి, దుగ్గిరాల సుబ్బలక్ష్మి, బూసి జయలక్ష్మి, సాదే లక్ష్మీ, ముద్రగడ నాగ సత్యవేణి, ఉప్పలపు పావని, బళ్ల సుధారాణి యల్లమిల్లి చంద్రకుమారి, రాయుడు రాజేశ్వరి, బూసి మరియమ్మ, బయ్యే ఆదిలక్ష్మి, పప్పుల గంగా భవాని, సరేళ్ల సరిత, మోర్త విజయలక్ష్మి, తోట కమలాదేవి, బయ్యే అది లక్ష్మీ కొడమంచిలి కుమారి కొదమంచిలి లక్ష్మీ తదితర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్పు అనేది మహిళలతోనే సాధ్యం

### ఆత్రేయపురం మండల మహిళా సమావేశంలో పాల్గొన్న సత్యానందరావు





**కొత్త పేట ఆత్రేయపురం మార్చి1. విశ్వం వాయిస్ న్యూస్.**
ఆత్రేయపురం మండల వాడపల్లి మహాలక్ష్మిరాజు కళ్యాణ మండపంలో జరిగిన మండలస్థాయి మహిళా సమావేశంలో కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్పు అనేది మహిళలతోనే సాధ్యమని కొత్తపేట నియోజకవర్గంలో కూడా మహిళలే మార్పు తీసుకొస్తారని అన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంది తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో డ్వాక్రా వంటి పథకాలతోనే అని గుర్తుచేశారు. మహాశక్తి పథకాలతో మహిళలను మరింతగా ఆర్థిక పురోగతి చెందేలా రాబోయే తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం చూసుకుంటుందని భరోసా ఇచ్చారు. మహిళలంతా ప్రతి ఇంటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరించి, తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం రావాల్సిన ఆవశ్యకతను అందరికీ వివరించాలని సత్యానందరావు కోరారు.

## 50 కుటుంబాల వారు సుమారు 200 మంది తెలుగుదేశం పార్టీలోకి

### భారీగా ఏనుగులమహల్ నుండి వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరికలులికండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సత్యానందరావు





**కొత్త పేట మార్చి 1విశ్వం వాయిస్ న్యూస్.**
కొత్తపేట మండలం శివారు ఏనుగులమహల్ గ్రామంలో వైసీపీని నుండి 50 కుటుంబాల వారు సుమారు 200 మంది తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన అందరికీ సాదరంగా స్వాగతం పలుకుతున్నానని, ఎటువంటి బేధాలు లేకుండా టీడీపీ కుటుంబ సభ్యులతోనూ అలాగే జనసేన పార్టీ కుటుంబ సభ్యులతోనూ కలసి మెలసి పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో మన ప్రభుత్వం ఏర్పడటం కోసం అలాగే కొత్తపేట నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థిగా తన గెలుపుకోసం కృషి చేయాలని సత్యానందరావు కోరారు. వాసంశెట్టివారిపాలెం. కనకదుర్గమ్మ గుడి వద్ద నుండి హరిజనపేట నుండి పార్టీలో చేరారు.



## సినీ వాయిస్ CINEMA

# 'కల్కి'లో రాజేంద్రప్రసాద్



%హీరో ప్రభాస్-నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో రానున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ'లో సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ కూడా నటిస్తున్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ప్రకటించారు. 'వందల కోట్లతో సినిమాలు తెరకెక్కిస్తున్నారు. నేను 'పాజెక్ట్ కె'లో కూడా నటిస్తున్నాను. అలాగే మహేష్‌బాబుతో కూడా నటిస్తున్నాను' అని ఓ వీడియో ద్వారా వెల్లడించారు.

# చూపు తిప్పనివ్వని అందాల వాణి

నాని హీరోగా నటించిన ఆహా కళ్యాణం సినిమా తో తెలుగు మరియు తమిళ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ వాణి కపూర్. ఆ సినిమా డిజాస్టర్ అవ్వడంతో మళ్లీ సౌత్ లో కనిపించలేదు. బాలీవుడ్ లో అడపా దడపా సినిమా ఆఫర్లు దక్కించుకుంటూ కెరీర్ లో ముందుకు సాగింది. ఇటీవల అనూహ్యంగా ఈ అమ్మడికి స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ అన్నట్లుగా వరుసగా ఆఫర్లు వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ఈ అమ్మడు బాలీవుడ్ లో చేసిన సినిమాలు కూడా మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరింది.ఇక ఈ అమ్మడు తన అందాల ఆరబోత ఫోటోలతో రెగ్యులర్ గా సోషల్ మీడియా ద్వారా సందడి చేస్తూనే ఉంటుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు ఆకట్టుకుంది. అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వైరల్ అవుతోంది. చూపు తిప్పనివ్వని అందం ఈ అమ్మడిది అంటూ నిరూపితం అయ్యింది. క్లీ వేజ్ షో తో స్లీవ్ లెస్ డ్రెస్ లో ఆహా అనిపించేంత అందంగా ఉన్న ఈ అమ్మడి ఫోటోలు ఎప్పటిలాగే నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆకట్టుకునే అందంతో పాటు ఈ రేంజ్ లో స్కిన్ షో చేస్తే ఎంతటి వారైనా కూడా చూపు తిప్పుకోవడం కష్టమే కదా అన్నట్లుగా నెట్టింట కామెంట్స్ వినిపిస్తున్నాయి.



# టోక్యోకు రష్మిక

క్రంచీరోల్ అనిమీ అవార్డ్సులో భారత్ తరపున పాల్గోనేందుకు జపాన్‌లోని టోక్యోకు హీరోయిన్ రష్మిక మందన్నా వెళ్లారు. శనివారంనాడు ఈ అవార్డుల వేడుక జరగనుంది. గ్లోబల్ ఈవెంట్‌గా ఈ అవార్డుల కార్యక్రమం జరగనుంది. మనదేశం నుంచి రష్మికకు మాత్రమే ప్రాతినిధ్యం లభించింది. టోక్యో ఎయిర్‌పోర్టులో అక్కడి జపాన్ ఫ్యాన్స్ ఆమెకు పూలబొకేలతో స్వాగతం పలికారు.

# రాజకీయాల్లోకి వచ్చేది లేదు : ప్రశాంత్



ఇప్పట్లో తనకు రాజకీయాల్లోకి రావాలన్న ఉద్ధేశ్యం లేదని హీరో ప్రశాంత్ స్పష్టంచేశారు. గత కొన్ని రోజులుగా ఆయన ద్విచక్ర వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పిస్తూ ప్రచారం కూడా చేస్తున్నారు. తిరునెల్వేలి, తూత్తుక్కుడి జిల్లాల్లో పర్యటించి అభిమానులను కలుసుకున్నారు. రాజకీయాల సంగతి పక్కని పెడితే నటుడిగా ప్రజలకు ఏమి చేయగలనో అదే చేస్తానని అన్నారు. ప్రస్తుతం 'గోట్' సినిమాలో నటిస్తున్నానని చెప్పారు.

## క్రీడా వాయిస్

# సెమీస్‌లో ఓడిన బాంబ్రి జోడీ

### దుబాయ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్



దుబాయ్: దుబాయ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పురుషుల డబుల్స్‌లో భారత్ పోరు ముగిసింది. సెమీస్‌కు చేరిన ఏకైక జోడీ యుకీ బాంబ్రీ-ఆర్.హాస్ జంట వరుససెట్లలో ఓటమిపాలైంది. శుక్రవారం జరిగిన సెమీస్‌లో బాంబ్రీ-హాస్ 3-6, 6-7(2-7)తో 2వ సీడ్ క్రాజిసెక్(అమెరికా)-డోడిగ్(క్రొయేషియా) చేతిలో ఓడారు. తొలి సెట్‌ను సునాయాసంగా ఓడిన బాంబ్రీ జంట రెండో గేమ్‌లో సత్తా చాటారు. ఆ సెట్ టై బ్రేక్‌కు దారితీయగా.. టైబ్రేక్‌లో ఓటమిపాలయ్యారు.

# ఐర్లాండ్ నయా చరిత్రటెస్టుల్లో తొలి విజయం

### ఆఫ్ఘన్‌తో ఏకైక టెస్ట్‌లో గెలుపు



అబుదాబి: ఆరేళ్ల క్రితం టెస్టు హెూదా పొందిన ఐర్లాండ్ జట్టుకు ఊరట లభించింది. రెడ్‌బాల్ క్రికెట్‌లో తొలి విజయాన్ని అందుకుంది. ఆఫ్ఘనిస్తాన్‌తో అబుదాబిలోని టోలరెన్స్ ఓవల్ వేదికగా జరిగిన ఏకైక టెస్టులో ఆండ్రూ బల్బిర్ని సారథ్యంలోని ఐర్లాండ్ జట్టు ఆరు వికెట్ల తేడాతో ఆఫ్ఘనిస్తాన్‌పై ఘన విజయాన్ని సాధించింది. ఆఫ్ఘనిస్తాన్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 218పరుగులకు ఆలౌట్ కావడంతో ఐర్లాండ్ జట్టు 111పరుగుల లక్ష్యాన్ని ఛేదించాల్సి వచ్చింది. ఆ లక్ష్యాన్ని ఐర్లాండ్ జట్టు కేవలం 4వికెట్లు కోల్పోయి ఛేదించి సరికొత్త చరిత్ర సృష్టించింది. అబుదాబి వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో ఆఫ్ఘన్ 155 పరుగులు చేయగా.. ఐర్లాండ్ 263 పరుగులు చేసింది. దీంతో ఐర్లాండ్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 108 పరుగుల ఆధిక్య లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ 218 పరుగులకే పరిమితమవడంతో ఐర్లాండ్ 111 పరుగుల లక్ష్యం ఛేదించాల్సి రాగా.. 13 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన ఐర్లాండ్‌ను బల్బిర్ని (56నాటౌట్‌బీ 96 బంతుల్లో, 5ఫోర్లు) వికెట్ కీపర్ బ్యాటర్ లర్కన్ టక్కర్ (27నాటౌట్, 57 బంతుల్లో, 2ఫోర్లు) విజయతీరానికి చేర్చారు. వీరు ఐదో వికెట్‌కు అజేయంగా 72 పరుగులు జోడించి ఐర్లాండ్‌కు చారిత్రక విజయాన్ని అందించారు. అఫ్గాన్ బౌలర్లలో నవీన్ జద్రాన్ రెండేసి వికెట్లు తీసారు. 2018లో టెస్టు హెూదా పొందిన ఐర్లాండ్.. ఎనిమిదో టెస్ట్‌లో ఐర్లాండ్ ఎట్టకేలకు విజయాన్ని అందుకుంది.

# గుజరాత్‌ను కట్టడి చేసిన యుపి

### గుజరాత్ జెయింట్స్ 142/5

### మహిళల ప్రిమియర్ లీగ్



బెంగళూరు: మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో గుజరాత్ జెయింట్ ఆటతీరు మారలేదు. యుపి వారియర్స్ మహిళలపై తొలిగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ జెయింట్స్ బ్యాటర్స్ మరోసారి నిరాశపరిచారు. గత రెండు మ్యాచ్‌ల్లో 120పరుగులు తంటాలు పడ్డ ఆ జట్టు శుక్రవారం యుపి వారియర్స్‌పై నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్లు కోల్పోయి 142పరుగులే చేసింది. 26 బంతుల్లో 4 బౌండరీలు, ఓ సిక్సర్ సాయంతో 35 పరుగులు చేసిన ఫొబె లిచ్‌ఫీల్డ్ ఆ జట్టులో టాప్ స్కోరర్. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్‌కు శుభారంభమే దక్కింది. లారా వోల్వార్ట్ (26 బంతుల్లో 28, 4 ఫోర్లు) రాణించడంతో 5 ఓవర్లలోనే 40 పరుగులు చేసింది. వోల్వార్ట్ ధాటిగా ఆడినా కెప్టెన్ బెత్ మూనీ(16) మాత్రం ఆచి తూచి ఆడింది. వన్ డౌన్‌లో వచ్చిన హర్లీన్ డియోల్.. 24 బంతులాడి 18 పరుగులే చేసింది. 13 ఓవర్లలో 83 రన్స్‌కు 3 వికెట్లు కోల్పోయిన గుజరాత్‌ను ఆష్లే గార్డ్‌నర్ (17 బంతుల్లో 30, 4 ఫోర్లు, సిక్సర్) , ఫొబె లిచ్‌ఫీల్డ్ ఆదుకున్నారు. నాలుగో వికెట్‌కు వీరిద్దరూ 52 పరుగులు జోడించారు. ఆఖర్లో స్కోరును పెంచే క్రమంలో వీరిద్దరూ ఔటవ్వడంతో నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 142 పరుగులకే పరిమితమైంది. యూపీ స్పిన్నర్ సోఫి ఎక్లేస్టోన్‌కు మూడు, గైక్వాడ్‌కు ఒక వికెట్ దక్కాయి.

స్కోర్‌బోర్డు.. గుజరాత్ జెయింట్స్: వోల్వోడట్ (సి)ఆటపట్టు (బి)ఎక్లేస్టోన్ 28, మూనీ (సి)హ్యారిస్ (బి)ఎక్లేస్టోన్ 16, హర్లిన్ డియోల్ (సి)అంజలి (బి)గైక్వాడ్ 18, లిచ్‌ఫీల్డ్ (రనౌట్) సల్మా ఠాకూర్ 35, గార్డినర్ (సి)ఆటపట్టు (బి)ఎక్లేస్టోన్ 30, హేమలత (నాటౌట్) 2, బ్రేస్ (నాటౌట్) 5, అదనం 8. (20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 142పరుగులు.

వికెట్ల పతనం : 1/40, 2/61, 3/83, 4/135, 5/135

బౌలింగ్: ఆటపట్టు 4-0-19-0, అంజలి శర్వాణి 1-0-13-0, గైక్వాడ్ 4-0-33-1, హ్యారిస్ 3-0-21-0, ఎక్లేస్టోన్ 4-0-20-3, దీప్తి శర్మ 4-0-28-0

# విజేత పుణేరి పల్టన్స్‌ఫైనల్లో హర్యానా స్టీలర్స్‌పై గెలుపు

హైదరాబాద్: ప్రొ కబడ్డీ సీజన్-10 టైటిల్‌ను పుణేరి పల్టన్స్ తొలిసారి కైవసం చేసుకుంది. గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శుక్రవారం ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్లో పుణేరి జట్టు 28-25పాయింట్ల తేడాతో హర్యానా స్టీలర్స్‌పై విజయం సాధించింది. పుణేరి కెప్టెన్ అస్లామ్ ముస్తఫా(4పాయింట్లు) ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చగా.. పంకజ్ మోహిత్(9పా) , మోహిత్ గోయట్(5) రైడ్‌లో సత్తా చాటారు. ఇక గౌరవ్ ఖత్రి(4) ట్యాకిల్స్‌లో రాణించాడు. హర్యానా జట్టులో శివమ్(6)రైడ్‌లో సత్తా చాటగా.. వినయ్(3), ఆశీశ్(2) ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచారు. పుణేరి జట్టు ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చగా.. హర్యానా జట్టు ట్యాకిల్స్‌లో ఆశించినస్థాయిలో రాణించలేకపోయింది.

ప్రైజ్‌మనీ.. విజేత(పుణేరి పల్టన్స్) : రూ.3కోట్లు
రన్నరప్(హర్యానా స్టీలర్స్): రూ.1.80కోట్లు
3, 4స్థానాలు : రూ.90లక్షలు(ఒక్కో జట్టుకు)
5, 6 స్థానాలు : రూ.45లక్షలు(ఒక్కో జట్టుకు)






VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com